RNI.No. TELTEL/2010/32434

TELANGANA RISING 2047

# అన్వేష నేత్రం

ఎడిటర్ : గోళ్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :12 సంచిక : 88 | శుక్రవారం 31 జులై 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00



విద్యార్థులపై లాఠీచార్జ్ చేస్తే..

## అమిత్ షా ఎందుకు మౌనంగా ఉన్నారు? : ఖర్గే

నీట్ ప్రశ్న పత్రం లీక్, విద్యా వ్యవస్థలో సంస్కరణల కోసం ఆందోళనకు దిగిన వారిపై పోలీసులు లాఠీఛార్జ్ చేశారని రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులపై బాష్పవాయువు కూడా ప్రయోగించారని తెలిపారు. పోలీసుల తీరుపై కేంద్రం హోం శాఖ మంత్రి అమిత్ షా ఎందుకు మౌనంగా ఉన్నారని ఆయన ప్రశ్నించారు. గురువారం రాజ్యసభలో విద్యార్థుల ఆందోళనల నేపథ్యంలో చోటు చేసుకున్న పరిణామాలపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా ఖర్గే మాట్లాడుతూ.. ఇంతటి దారుణ ఘటనకు అమిత్ షాదే బాధ్యత అని స్పష్టం చేశారు. దీనిపై ఇంతవరకు అమిత్ షా ఎలాంటి ప్రకటన చేయలేదంటూ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.

2



విద్యావ్యవస్థ రాష్ట్రంలో బలపడిందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానిం చారు. తెలంగాణలోనూ ప్రపంచ స్థాయి ప్రమాణాలతో కూడిన విద్యావ్యవస్థ ఉండాలనేది తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. 2034 వరకు తానే ముఖ్యమంత్రిగా ఉంటానని స్పష్టం చేశారు. ఈరోజు(గురువారం) ఎంసీహెచ్ఆర్డీ(వీజ=ఎ=ణ)లో ఫిన్‌లాండ్, జర్మనీ దేశాలలో పర్యటించి వచ్చిన ఉపాధ్యాయుల బృందంతో ఇంటరాక్షన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు కే.కేశవరావు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. 'టీచర్ ఇంటర్నేషనల్ ఎక్స్‌పోజర్ విజిట్ అండ్ ఎడ్యుకేషనల్ ఎక్స్‌చేంజ్' కార్యక్రమంలో భాగంగా ఫిన్‌లాండ్, జర్మనీ దేశాల్లో ఉపాధ్యాయుల బృందం పర్యటించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు.

## 2034 వరకూ నేనే

# ముఖ్యమంత్రిగా ఉంటా

- విద్యావ్యవస్థ రాష్ట్రంలో బలపడింది
- ప్రపంచ స్థాయి విద్యావ్యవస్థ ఉండాలనేది లక్ష్యం
- రెసిడెన్షియల్ స్కూళ్లకు పీపీ శ్రీకారం చుట్టారు..
- విద్యలో నాణ్యత పెరగాలి, పిల్లలకు పౌష్టికాహారం అందాలి
- తెలంగాణలో తనకు తెలిసిన మేధావులు ఇద్దరే
- వారిలో కేకే, జైపాల్‌రెడ్డి అని అభివర్ణించారు.
- ప్రతీ విద్యార్థిపై రూ.1,08,000 ఖర్చు చేస్తున్నాం
- ప్రపంచంతో పోటీ పడాలంటే ఈ విద్యా నాణ్యత సరిపోదు..
- ప్రపంచం ఇంకా మెరుగైన నాణ్యమైన విద్య ఆశిస్తుంది
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

వార్త 2లో

రాజ్యసభ ముందుకు

## యాంటీ పేపర్ లీక్ బిల్లు



**ఇంటర్నెట్ డెస్క్:** దేశవ్యాప్తంగా అన్ని పరీక్ష ప్రశ్నపత్రాల లీకేజీలకు అడ్డుకట్ట వేసే దిశగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన పబ్లిక్ ఎగ్జామినేషన్(ప్రివెన్షన్ ఆఫ్ అన్‌ఫెయిర్ మీన్స్) సవరణ బిల్లు-2026పై రాజ్యసభకు రానుంది. ఈ బిల్లును ఇప్పటికే లోక్‌సభ ఆమోదించగా.. నేడు(గురువారం) ఎగువసభలో దీనిపై సుదీర్ఘ చర్చ జరగనుంది. పరీక్షల నిర్వహణలో పారదర్శకతను పెంపొందించడం, ప్రశ్నపత్రాల లీకేజీలు, మోసపూరిత చర్యలు, ఇతర అక్రమాలకు పాల్పడే వారిపై మరింత కఠిన చర్యలు తీసుకునేలా ఈ బిల్లును రూపొందించారు. ఇటీవలి కాలంలో దేశంలోని పలు పరీక్షల్లో చోటుచేసుకున్న అవకతవకల నేపథ్యంలో పరీక్షా వ్యవస్థపై ప్రజల్లో విశ్వాసాన్ని నెలకొల్పడమే ఈ బిల్లు ప్రధాన ఉద్దేశమని కేంద్రం చెబుతోంది.



2

బీజేపీలో చేరాలని..

## లేదంటే కుటుంబాన్ని చంపేస్తామంటూ..: దీప్కే

కాక్రోచ్ జనతా పార్టీ(సీజేపీ) వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే సంచలన వ్యాఖ్యలు చేశారు. తనను భారతీయ జనతా పార్టీ(బీజేపీ)లో చేరాలని కొందరు బెదిరిస్తున్నారని ఆరోపించారాయన. కాషాయం పార్టీలో చేరకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నారన్నారు. అంతేకాకుండా.. తన కుటుంబ సభ్యులను చంపేస్తామంటూ గుర్తుతెలియని వ్యక్తులు ఫోన్ చేసి బెదిరింపులకు పాల్పడుతున్నారని చెప్పుకొచ్చారు.



2

నీట్ పేపర్ లీక్ నిరసన..

## పెల్లెట్ గన్స్ వాడకంపై సుప్రీంకోర్టు సీరియస్

ఢిల్లీలో నీట్ పేపర్ లీక్ నిరసనల సందర్భంగా విద్యార్థులపై పెల్లెట్ గన్స్ ప్రయోగించినట్లు ఆరోపణలు వచ్చిన విషయం తెలిసిందే. ఈ విషయంపై సుప్రీంకోర్టు (గురువారం) విచారణ చేపట్టింది. ఈ అంశాన్ని అత్యంత తీవ్రంగా పరిగణించిన ప్రధాన న్యాయమూర్తి ధర్మాసనం, నిరసనల నియంత్రణలో భద్రతా బలగాలు అనుసరించాల్సిన విధివిధానాలపై స్పష్టమైన ప్రోటోకాల్ రూపొందించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడింది.

రెండు దఫాలుగా ఏడు లక్షల

## ఇందిరమ్మ ఇళ్లు మంజూరు

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



2

గత ప్రభుత్వం రూ.8 లక్షల కోట్ల మేర అప్పులు చేసిందని, పీకల్లోతు కష్టాల్లో ఉన్నప్పటికీ ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలను అందజేస్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఈరోజు(గురువారం) జిల్లాలోని చంద్రుగొండ మండలం మంగయ్య బంజర గ్రామంలో 45 లక్షల రూపాయల నిధులతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్, లో - లెవల్ కాజ్‌వేను మంత్రి ప్రారంభించారు.



2

రెండు రోజులుగా వర్షాలు..

## అధికారులు అందరూ ఫీల్డ్‌లో ఉండాల్సిందే: మంత్రి కోమటిరెడ్డి

మాజీ సిఎం నితీష్ కుమార్ ఇంటి

2

## వద్ద కాల్పులు.. ఇద్దరికి గాయాలు





2

ఉదయ్ కృష్ణారెడ్డి

## రిమాండ్ రిపోర్టులో వెలుగులోకి కీలక అంశాలు

# 2034 వరకూ నేనే ముఖ్యమంత్రిగా ఉంటా

## విద్యావ్యవస్థ రాష్ట్రంలో బలపడింది

### ప్రపంచ స్థాయి విద్యావ్యవస్థ ఉండాలనేది లక్ష్యం

### రెసిడెన్షియల్ స్కూళ్లకు పీవీ శ్రీకారం చుట్టారు..

### విద్యలో నాణ్యత పెరగాలి, పిల్లలకు పౌష్టికాహారం అందాలి

### తెలంగాణలో తనకు తెలిసిన మేధావులు ఇద్దరే

### వారిలో కేకే, జైపాల్‌రెడ్డి అని అభివర్ణించారు.

### ప్రతీ విద్యార్థిపై రూ. 1,08,000 ఖర్చు చేస్తున్నాం

### ప్రపంచంతో పోటీ పడాలంటే ఈ విద్యా నాణ్యత సరిపోదు..

### ప్రపంచం ఇంకా మెరుగైన నాణ్యమైన విద్య ఆశిస్తుంది

### తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

విద్యావ్యవస్థ రాష్ట్రంలో బలపడిందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానిం చారు. తెలంగాణలోనూ ప్రపంచ స్థాయి ప్రమాణాలతో కూడిన విద్యావ్యవస్థ ఉండాలనేది తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. 2034 వరకు తానే ముఖ్యమంత్రిగా ఉంటానని స్పష్టం చేశారు. ఈరోజు(గురువారం) ఎంసీహెచ్‌ఆర్డీ(వీజ=న=ణ)లో ఫిన్‌లాండ్, జర్మనీ దేశాలలో పర్యటించి వచ్చిన ఉపాధ్యాయుల బృందంతో ఇంటరాక్షన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు కే.కేశవరావు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. 'టీచర్ ఇంటర్నేషనల్ ఎక్స్‌పోజర్ విజిట్ అండ్ ఎడ్యుకేషనల్ ఎక్స్‌చేంజ్' కార్యక్రమంలో భాగంగా ఫిన్‌లాండ్, జర్మనీ దేశాల్లో ఉపాధ్యాయుల బృందం పర్యటించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు.

**రెసిడెన్షియల్ స్కూళ్లకు పీవీ శ్రీకారం చుట్టారు..**

జవాహర్‌లాల్ నెహ్రూ, ఇందిరాగాంధీ, పీవీ నర్సింహారావు వేసిన పునాదులతో ఇప్పుడు మన దేశంలో లైఫ్‌స్పాన్ పెరిగిందని సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. రెసిడెన్షియల్ స్కూళ్లకు పీవీ శ్రీకారం చుట్టారని తెలిపారు. ఇక్కడి పిల్లలు ప్రపంచంతో పోటీ పడాలని చెప్పారు. విద్యలో నాణ్యత పెరగాలని, పిల్లలకు పౌష్టికాహారం అందాలని సూచించారు. తెలంగాణలో తనకు తెలిసిన మేధావులు ఇద్దరేనని.. వారిలో కేకే, జైపాల్‌రెడ్డి అని అభివర్ణించారు. విద్య విషయంలో బాధ్యత తీసుకోవాలని కేకేను అడిగానని చెప్పుకొచ్చారు. ఆయన సలహాదారుగా అనేక సూచనలు చేస్తున్నారని తెలిపారు. వెనకబా టుతనానికి కారణం చదువులేకపోవడమేనని చెప్పుకొచ్చారు. చదువుకున్న ఎస్సీలు సమాజంలో మంచి స్థానంలో ఉన్నారని వివరించారు. ఆస్తులున్నా.. చదువు లేకపోతే సమాజంలో వెనకపడిపోతున్నారని వెల్లడించారు. విద్యార్థులను సమాజంలో గొప్పగా నిలబెట్టగలిగిన శక్తి ఉపాధ్యాయులకు ఉందని కొనియాడారు. ప్రతీ విద్యార్థిపై రూ. 1,08,000 ఖర్చు తాము చేస్తున్నామని సీఎం పేర్కొన్నారు. ప్రపంచంతో పోటీ పడాలంటే ఈ విద్యా నాణ్యత సరిపోదు.. పీవీ నర్సింహారావు రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రారంభించారని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. సర్వేల్‌లో ఆ స్కూల్లోనే ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు చదువుకున్నారని ప్రస్తావించారు. నవోదయకు స్ఫూర్తి సర్వేల్ గురుకులమని చెప్పుకొచ్చారు. ప్రపంచంతో పోటీ పడాలంటే ఈ విద్యా నాణ్యత సరిపోదని అభిప్రాయపడ్డారు. ప్రపంచం ఇంకా మెరుగైన నాణ్యమైన విద్య ఆశిస్తుందని తెలిపారు. నేర్చుకోవడమే కాదని.. నేర్చుకున్న వాళ్లతో ఇక్కడి విద్యార్థులు పోటీ పడాలని అన్నారు. జర్మన్, జపాన్, సౌత్ కొరియా, చైనా లాంటి దేశలతో ఇక్కడి విద్యార్థులు పోటీ పడాలని సూచించారు. బదిలీలు, ప్రమోషన్లు అన్నీ అడగకుండానే తాము ఇచ్చామని తెలిపారు. ఉపాధ్యాయ సంఘాల సమస్యలు తనకు వదిలేయాలని అన్నారు. వారి సమస్యలను తాను పరిష్కరిస్తానని మాటిచ్చారు. 2023 వరకు ఒకటో తేదీనే జీతాలు పడ్డాయా? అని ప్రశ్నించారు. ఈ మూడేళ్లు తెలంగాణను సక్రమంగానే నడిపించానని స్పష్టం చేశారు. ఎక్కడా ఆగం కాలేదని.. కలగాపులగం చేయలేదని తెలిపారు. ప్రతి విద్యార్థిపై రూ. 1,08,000 ఖర్చు చేస్తున్నామని వెల్లడించారు. 2014-23 మధ్య డ్రాపౌట్స్ పెరిగాయని వివరించారు. 2023-26 వరకు డ్రాపౌట్స్ తగ్గి అడ్మిషన్లు పెరిగాయని చెప్పుకొచ్చారు. విద్యాశాఖలో తాము తెచ్చిన సంస్కరణలే ఇందుకు కారణమని వెల్లడించారు. క్రమశిక్షణ లేకపోతే ఎంత తెలివి ఉన్నా పనికిరారని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.



# విద్యార్థులపై లాఠీఛార్జ్ చేస్తే.. అమిత్ షా ఎందుకు మౌనంగా ఉన్నారు? : ఖర్గే

న్యూఢిల్లీ, అన్వేషనేత్రం ప్రతినిధి

నీట్ ప్రశ్న పత్రం లీక్, విద్యా వ్యవస్థలో సంస్కరణల కోసం ఆందోళనకు దిగిన వారిపై పోలీసులు లాఠీఛార్జ్ చేశారని రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులపై బాష్పవాయువు కూడా ప్రయోగించారని తెలిపారు. పోలీసుల తీరుపై కేంద్రం హోం శాఖ మంత్రి అమిత్ షా ఎందుకు మౌనంగా ఉన్నారని ఆయన ప్రశ్నించారు. గురువారం రాజ్యసభలో విద్యార్థుల ఆందోళనల నేపథ్యంలో చోటు చేసుకున్న పరిణామాలపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా ఖర్గే మాట్లాడుతూ.. ఇంతటి దారుణ ఘటనకు అమిత్ షాదే బాధ్యత అని స్పష్టం చేశారు. దీనిపై ఇంతవరకు అమిత్ షా ఎలాంటి ప్రకటన చేయలేదంటూ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఢిల్లీ ఘటనపై నోరు విప్పి మాట్లాడాలంటూ కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాను ఖర్గే డిమాండ్ చేశారు. పేపర్ లీక్ వల్ల విద్యార్థులు నష్టపోవాలా? అని కేంద్రాన్ని ఆయన సూటిగా ప్రశ్నించారు. నీట్ పేపర్ లీక్ కారణంగా.. చాలామంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల ఆవేదనను అర్థం చేసుకోవాలని ఈ సందర్భంగా కేంద్రానికి ఖర్గే స్పష్టం చేశారు. విద్యార్థులకు జరిగిన నష్టాన్ని ఎవరు భర్తీ చేయాలి? అని మోదీ సర్కారును ఆయన నిలదీశారు. పేపర్ లీక్ అనేది తలదించుకోవాల్సిన అంశమని ఖర్గే అభివర్ణించారు. 2024లోనే ఈ బిల్లు ఎందుకు తీసుకురాలేదని కేంద్రాన్ని ఆయన ప్రశ్నించారు. ఎన్నికల్లో గెలుపు తప్ప విద్యార్థులపై ప్రేమ లేదని కేంద్ర వైఖరిని ఎండగట్టారు. బిహార్‌లో ఆందోళనకు దిగిన విద్యార్థులపై తుపాకులు ఎక్కుబెట్టారని విమర్శించారు. ఆందోళన చేసిన యువత ఉగ్రవాదులు కాదు కదా? అని కేంద్రానికి ఖర్గే చురకలంటించారు.

# బీజేపీలో చేరాలని.. లేదంటే కుటుంబాన్ని చంపేస్తామంటూ..: దీప్కే

ఇంటర్నెట్ డెస్క్: అన్వేషనేత్రం ప్రతినిధి

కాక్రోచ్ జనతా పార్టీ(సీజేపీ) వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే సంచలన వ్యాఖ్యలు చేశారు. తనను భారతీయ జనతా పార్టీ(బీజేపీ)లో చేరాలని కొందరు బెదిరిస్తున్నారని ఆరోపించారాయన. కాషాయం పార్టీలో చేరకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నారన్నారు. అంతేకాకుండా.. తన కుటుంబ సభ్యులను చంపేస్తామంటూ గుర్తుతెలియని వ్యక్తులు ఫోన్ చేసి బెదిరింపులకు పాల్పడుతున్నారని చెప్పుకొచ్చారు. అయితే.. ఈ బెదిరింపులపై సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినట్టు దీప్కే తెలిపారు. ప్రజాస్వామ్య దేశంలో భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేసే వారిపై ఇలా బెదిరింపులకు పాల్పడటం ఆందోళనకరమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పెల్లెట్ గన్స్ వినియోగంపై కూడా స్పందించారు దీప్కే. ఈ అంశంపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా దేశ ప్రజలకు స్పష్టమైన సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పెల్లెట్ గన్స్ ప్రయోగానికి సంబంధించిన విధానంపై కేంద్ర ప్రభుత్వం తన వైఖరిని వెల్లడించాలని కోరారు. ప్రస్తుతం.. ఈ వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి.

# నీట్ పేపర్ లీక్ నిరసన.. పెల్లెట్ గన్స్ వాడకంపై సుప్రీంకోర్టు సీరియస్

ఢిల్లీ, అన్వేషనేత్రం ప్రతినిధి

ఢిల్లీలో నీట్ పేపర్ లీక్ నిరసనల సందర్భంగా విద్యార్థులపై పెల్లెట్ గన్స్ ప్రయోగించి నట్లు ఆరోపణలు వచ్చిన విషయం తెలిసిందే. ఈ విషయంపై సుప్రీంకోర్టు ఈరోజు (గురువారం) విచారణ చేపట్టింది. ఈ అంశాన్ని అత్యంత తీవ్రంగా పరిగణించిన ప్రధాన న్యాయమూర్తి ధర్మాసనం, నిరసనల నియంత్రణలో భద్రతా బలగాలు అనుసరించాల్సిన విధివిధానాలపై స్పష్టమైన ప్రోటోకాల్ రూపొందించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడింది. ఈ కేసు విచారణ సందర్భంగా విద్యార్థులపై మెటాలిక్ పెల్లెట్లు ఉపయోగించారనే ఆరోపణలపై వాడీవేడి వాదనలు జరిగాయి. పెల్లెట్ గన్స్ వినియోగానికి సంబంధించి దేశవ్యాప్తంగా ఒకే విధమైన స్పష్టమైన మార్గదర్శకాలు ఉండాలని సుప్రీంకోర్టు సూచించింది. జులై 20వ తేదీన జంతర్ మంతర్ ప్రాంతంలో మోహరించిన రాపిడ్ యాక్షన్ ఫోర్స్ ప్రయోగించిన అమ్యునిషన్‌కు సంబంధించిన అన్ని లాగ్స్, రికార్డులను భద్రపరచాలని కేంద్ర ప్రభుత్వాన్ని ధర్మాసనం ఆదేశించింది. భవిష్యతు విచారణలో అవి కీలక ఆధారాలుగా ఉపయోగపడే అవకాశం ఉందని న్యాయస్థానం పేర్కొంది. ఈ కేసు విచారణ సందర్భంగా జస్టిస్ బాగ్చీ మాట్లాడారు. పెల్లెట్ గన్స్‌ను పూర్తిగా నిషేధించడం సాధ్యం కాదని, అయితే వాటి ప్రయోగానికి కచ్చితమైన నిబంధనలు, నియంత్రణలు తప్పనిసరిగా ఉండాలని వ్యాఖ్యానించారు. ఈ నిరసనల్లో హింసను ప్రేరేపించే వ్యక్తులను నియంత్రించేందుకు గ్రేడెడ్ రెస్పాన్స్ విధానం అవసరమని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. అదే సమయంలో, నిరసనల సమయంలో గాయపడిన విద్యార్థులకు తక్షణ వైద్య సహాయం అందించాలని ఢిల్లీ ప్రభుత్వాన్ని న్యాయస్థానం ఆదేశించింది. గాయపడిన వారందరికీ అవసరమైన చికిత్స, వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది. ఈ వ్యవహారానికి సంబంధించిన తదుపరి విచారణను వచ్చే మంగళవారానికి వాయిదా వేసింది. కేంద్రం, ఢిల్లీ ప్రభుత్వం, సంబంధిత అధికారుల నుంచి పూర్తి వివరాలతో నివేదికను సమర్పించాలని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది.

# రెండు దఫాలుగా ఏడు లక్షల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు

### మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

భద్రాద్రి కొత్తగూడెం,

గత ప్రభుత్వం రూ. 8 లక్షల కోట్ల మేర అప్పులు చేసిందని, పీకల్లోతు కష్టాల్లో ఉన్నప్పటికీ ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలను అందజేస్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఈరోజు(గురువారం) జిల్లాలోని చంద్రుగొండ మండలం మంగయ్య బంజర గ్రామంలో 45 లక్షల రూపాయల నిధులతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్, లో - లెవల్ కాజ్‌వేను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత కరెంటు, మహిళలకు ఉచిత బస్సు, రాష్ట్రవ్యాప్తంగా మొదటి దశలో 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చామన్నారు. రెండో విడతలో 2.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసినట్లు వెల్లడించారు. దీంతో రెండు దఫాలుగా ఏడు లక్షల ఇందిరమ్మ ఇళ్లను పేదవారికి మంజూరు చేసినట్లు తెలిపారు. హైదరాబాద్ నగరంలో లక్ష ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామని మంత్రి వెల్లడించారు. మూడు, నాలుగో విడతలో ప్రతి ఒక్క అర్హుడైన పేదవాడికి ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్ల విషయంలో కులం, మతం, పార్టీ అని చూడటం లేదన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేస్తున్న ఈ ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వాన్ని ప్రజలు ఆదరించాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.

# రెండు రోజులుగా వర్షాలు.. అధికారులు అందరూ ఫీల్డ్‌లో ఉండాల్సిందే: మంత్రి కోమటిరెడ్డి

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

తెలంగాణలో రెండు రోజులుగా విస్తారంగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ఆర్ అండ్ బీ అధికారులతో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఉమ్మడి జిల్లాలు, ఆర్ అండ్ బీ డివిజన్ల వారీగా రోడ్లు, బ్రిడ్జిలు, లో కాజ్‌వేలు, కల్వర్టుల వివరాలపై ఆరా తీశారు. ముంపు ప్రాంతాల్లో రాకపోకలకు ఇబ్బందులు లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. కల్వర్టులు, లో కాజ్‌వేలు, కోతకు గురైన రోడ్ల వద్ద ప్రమాద హెచ్చరిక బోర్డులు పెట్టాలన్నారు. అధికారులు అందరూ ఫీల్డ్‌లో ఉండాలని ఆదేశించారు. ఇప్పటికే నిర్మాణంలో ఉన్న రోడ్లు, బ్రిడ్జిల వద్ద తగు జాగ్రత్త చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు. క్షేత్రస్థాయిలో రెవెన్యూ, పోలీస్, విద్యుత్, ఇరిగేషన్ శాఖలతో సమన్వయం చేసుకోవాలన్నారు. ప్రతి రోజు ఫీల్డ్ రిపోర్ట్ తయారు చేయాలని, క్షేత్రస్థాయి ఇంజినీర్లతో మొబైల్ ఫోన్ కాన్ఫరెన్స్ నిర్వహిస్తానని వెల్లడించారు. ఈఎన్సీ నుంచి ఏఈ వరకూ అందరు పూర్తి అలెర్ట్‌గా ఉండాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.

# మాజీ సిఎం నితీష్ కుమార్ ఇంటి వద్ద కాల్పులు.. ఇద్దరికి గాయాలు

పాట్నా:

బీహార్ రాజధాని పాట్నా సమీపంలోని బక్తియార్‌పూర్‌లో గుర్తుతెలియని దుండగులు కాల్పులు జరపడంతో తీవ్ర కలకలం రేగింది. ఈ ఘటనలో ఇద్దరు యువకులు తీవ్రంగా గాయపడినట్లు సమాచారం. కాల్పుల ఘటన నేపథ్యంలో ఆ ప్రాంతంలో శాంతిభద్రతల పరిస్థితిపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. మాజీ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ నివాసం ముందు ఉన్న రహదారిపై, బక్తియార్‌పూర్ పోలీస్ స్టేషన్‌కు కేవలం 50 మీటర్ల దూరంలో ఈ కాల్పుల ఘటన చోటుచేసుకుంది. ప్రాథమిక సమాచారం ప్రకారం.. బుధవారం బక్తియార్‌పూర్‌లోని దేదార్ గ్రామానికి చెందిన విశాల్ కుమార్, అభిషేక్ కుమార్ 'స్టెయిర్ ఘాట్' వద్ద గంగా హారతిలో పాల్గొని తిరిగి మోటార్‌సైకిల్‌పై ఇంటికి వెళ్తుండగా ఈ ఘటన జరిగింది. దుండగులు ఆ ఇద్దరి కోసం కాపు కాశారని పోలీసులు తెలిపారు. వారు అక్కడికి చేరుకోగానే, దుండగులు ఒక్కసారిగా కాల్పులు జరిపి, ఇద్దరినీ తీవ్రంగా గాయపరిచి అక్కడి నుంచి పరారయ్యారని చెప్పారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని.. నిందితుల కోసం గాలింపు చర్యలు కూడా చేపట్టినట్లు పోలీసులు పేర్కొన్నారు.


## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలకు ముఖ్య సూచనలు

వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరుకుంటున్నాను..

నేనావత్ దేవరన్ నాయక్
యువ నాయకులు - దేవరకొండ






# అగ్రకులాల ఆధిపత్యం పై భగ్గుమన్న టి ఆర్ పి

## టిఆర్పీ రాష్ట్ర మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ బెల్లంకొండ నీరజ



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూలై :30 ( అన్వేషనేత్రం):**

అగ్రకులాల ఆధిపత్యం పై భగ్గుమన్న తెలంగాణ రాజ్యాధికార పార్టీ బహుజనుల పై ఇంకెన్నాళ్లు ఈ ఆధిపత్య పోరు అని తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ నీరజ గౌడ్ అన్నారు. గురువారం జిల్లా జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రకారం ప్రతి పౌరుడికి వ్యాపారం చేసుకునే, రాజకీయాల్లోకి వచ్చే అధికారం,హక్కు ఉందన్నారు. అధికార బలంతో బీసీలను అణచివేయాలని చూస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరిస్తున్నారు. అక్రమ కేసులకు భయపడే ప్రసక్తే లేదని, వట్టే జానయ్యకు టీఆర్‌పీతో పాటు బీసీ సంఘాలన్నీ పూర్తి అండగా ఉంటాయని స్పష్టం చేశారు. గతంలో జరిగిన వేల కోట్ల రూపాయల ధాన్యం కుంభకోణాలపై ఎలాంటి విచారణ జరపకుండా, సొంతంగా వ్యాపారాల్లో ఎదుగుతున్న చిన్న తరహా పారిశ్రామికవేత్తలను లక్ష్యంగా చేసుకోవడం ఎంతవరకు సమంజసమని ఆమె ప్రశ్నించారు. బీసీ సామాజికవర్గానికి చెందిన నాయకులు రాజకీయంగా, ఆర్థికంగా ఎదగకూడదా? అని ప్రభుత్వాన్ని నిలదీశారు. బీసీలపై ఎన్ని అక్రమ కేసులు నమోదు చేసినా వెనక్కి తగ్గేది లేదని, తెలంగాణలోని బీసీ సమాజం తమ హక్కుల కోసం పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. వట్టే జానయ్యకు టీఆర్పీ పార్టీ, బీసీ సంఘాలు అండగా నిలుస్తాయని పేర్కొన్నారు.అధికారంలో ఉన్నవారు రాజకీయంగా ఎదుర్కోలేక తప్పుడు కేసులు నమోదు చేస్తున్నారని, ఇలాంటి చర్యలను రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. వట్టే జానయ్యకు బెయిల్ వచ్చిన తర్వాత కూడా వజ్ర రైస్ మిల్ నుంచి జేపీ మిల్లుకు అక్రమంగా ధాన్యాన్ని తరలించారనే నెపంతో మరో కేసు పెట్టి జైల్లో ఉంచాలని వేసే ఎత్తుగడని సహించబోమని సివిల్ సప్లై అధికారులు అగ్రకులాలకు వత్తాసు పలుకుతూ కేసు నమోదు జేపించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో వట్టె జానయ్య యాదవ్ అమ్మ వట్టె ఐలమ్మ, జిల్లా అధ్యక్షుడు మామిడి అంజయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి మీర్ అక్బర్, పట్టణ అధ్యక్షుడు కుంభం నాగరాజు, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు కొన్నె మంజుల, ప్రధాన కార్యదర్శి నారాయణదాసు కవిత, పెన్ పహాడ్ మండల అధ్యక్షుడు ఆవుల అంజయ్య యాదవ్, ఆత్మకూర్ ఎస్ అధ్యక్షుడు బొల్లె సైదులు, సూర్యాపేట మండల అధ్యక్షుడు సోమగాని లింగస్వామి, నేలచర్ల మధు ప్రజాపతి, యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు కోల కరుణాకర్, వివిధ పాల్గొన్నారు.

# ప్రతి వార్డులో అభివృద్ధి పనులు వేగవంతం: ఎమ్మెల్యే బాలు నాయక్

నల్లగొండ /దేవరకొండ, జూలై 30(అన్వేషనేత్రం ప్రతినిధి ): ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. దేవరకొండ పట్టణంలోని ఒకటి, రెండు, మూడు వార్డుల పరిధిలో ఖిల్లా బజార్, బొడ్రాయి బజార్, పాత పోలీసు స్టేషన్ సమీపం, మసీదు వద్ద నిర్మిస్తున్న సిమెంట్ కాంక్రీటు రహదారులు, ముత్యాలమ్మ బజారులో చేపడుతున్న మురుగునీటి కాలువల నిర్మాణ పనులను గురువారం ఆయన పరిశీలించారు. పనుల నాణ్యతపై అధికారులను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా నిర్ణీత గడువులోగా పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రతి వార్డులో రహదారులు, మురుగునీటి కాలువలు, తాగునీటి సౌకర్యాలు తదితర మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందన్నారు. ప్రజల అవసరాల ఆధారంగానే అభివృద్ధి పనులు చేపడుతున్నామని, రాజకీయాలకు అతీతంగా అన్ని ప్రాంతాలకు సమాన ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో స్థానిక సంస్థలకు ప్రత్యేక నిధులు కేటాయిస్తున్నారని, దేవరకొండలో కూడా మౌలిక సదుపాయాల అభివృద్ధి వేగంగా కొనసాగుతోందని చెప్పారు. నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ





ఉండదని, ప్రజాధనాన్ని సద్వినియోగం చేసేలా అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పున్న శైలజ--వెంకటేశ్వర్లు, నల్గొండ పార్లమెంట్ సమన్వయకర్త ఎం.ఏ. సిరాజ్ ఖాన్, జిల్లా ప్రధాన కార్యదర్శి హనుమంతు వెంకటేష్ గౌడ్, పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



# ఆరోగ్య కార్డులకు.. అత్యవసరాలకు ఉపయోగం

## ఎన్‌జీ కళాశాలలో రక్త వర్గ నిర్ధారణ శిబిరం

**నల్లగొండ, జూలై 30 (అన్వేషనేత్రం ప్రతినిధి):**

నాగార్జున ప్రభుత్వ (ఎన్‌జీ) కళాశాలలో అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థుల కోసం గురువారం రక్త వర్గ నిర్ధారణ శిబిరం నిర్వహించారు. జీవసాంకేతిక శాస్త్రం, సూక్ష్మజీవ శాస్త్రం, ఎన్ఎస్ఎస్,







ఎన్‌సీసీ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరంలో సుమారు వంద మంది విద్యార్థులు, 50 మంది సిబ్బందికి రక్త పరీక్షలు నిర్వహించి వారి రక్త వర్గాలను నిర్ధారించారు. కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ పరంగి రవికుమార్ మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగులకు అందజేసే ఆరోగ్య కార్డుల్లో రక్త వర్గం నమోదు చేసుకోవడానికి ఈ శిబిరం ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రతి విద్యార్థి తన రక్త వర్గాన్ని తెలుసుకుని గుర్తింపు కార్డులో నమోదు చేయించుకోవడం అవసరమన్నారు. ప్రమాదాలు, అత్యవసర వైద్య పరిస్థితుల్లో తక్షణ రక్త మార్పిడికి రక్త వర్గ వివరాలు అత్యంత కీలకమని పేర్కొన్నారు. ఇటీవల కళాశాలలో చేరిన విద్యార్థులు కూడా రక్త పరీక్ష చేయించుకుని తమ రక్త వర్గాన్ని గుర్తింపు కార్డులో నమోదు చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అధ్యాపకులు బి. నాగరాజు, కోటయ్య, సుధాకర్, మల్లేశం, ఎన్‌సీసీ క్యాడెట్లు, ఎన్ఎస్ఎస్ స్వచ్ఛంద సేవకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘన స్వాగతం:



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి సన్నిధికి విచ్చేసిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి లితుమ్మల నాగేశ్వరరావులి గారికి, రవాణా మరియు బిసి సంక్షేమ శాఖ మంత్రి లిపొన్నం ప్రభాకర్‌లి గారికి స్థానిక శాసనసభ్యులు లిఆది శ్రీనివాస్ (శ్రీనివాస్/ఆది శ్రీనివాస్)లి మరియు ఆలయ అధికారులు, స్థానిక నాయకులు ఘనంగా స్వాగతం పలికారు.



లిప్రత్యేక పూజలు ఒ దర్శనం:లి మంత్రులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. లి లివర్షాలు కురవాలని 'వరుణ యాగం':లి రాష్ట్ర వ్యాప్తంగా సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి, పంటలు బాగా పండి రైతాంగం సుభిక్షంగా ఉండాలని కాంక్షిస్తూ మంత్రుల ఆధ్వర్యంలో శ్రీ రాజరాజేశ్వర స్వామివారి క్షేత్రంలో లివరుణ యాగంలి నిర్వహించారు.



# మిర్యాలగూడ అభివృద్ధి... ప్రజల సౌకర్యాలతోనే సంపూర్ణం

మిర్యాలగూడ పట్టణంలో సాగర్ రోడ్డుపై ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే లక్ష్యంతో రోడ్డు విస్తరణతో పాటు సెంట్రల్ లైటింగ్ కోసం నూతన డివైడర్ల నిర్మాణం చేపట్టడం అభినందనీయమైన చర్య. పట్టణ అభివృద్ధి కోసం ప్రభుత్వం, అధికారులు చేపడుతున్న కార్యక్రమాలకు ప్రజల సహకారం కూడా ఎంతో అవసరం.అయితే, గతంలో ప్రజలు వినియోగిస్తున్న ప్రధాన క్రాసింగ్ పాయింట్ల వద్ద ఉన్న యూ-టర్న్‌లను మూసివేయడంతో వాహనదారులు, వ్యాపారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన యూ-టర్న్‌లు ప్రజల అవసరాలకు అనుగుణంగా లేకపోవడంతో ఆశించిన ప్రయోజనం దక్కలేదు. ముఖ్యంగా మే నెల నుంచి ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటూ




తమ ఆవేదనను వ్యక్తం చేశారు.ప్రజల విజ్ఞప్తులు, సూచనలు, నిరసనల నేపథ్యంలో ఎమ్మెల్యే శ్రీ బత్తుల లక్ష్మారెడ్డి గారు స్పందించి, డివైడర్ల నిర్మాణం పూర్తయిన వెంటనే ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని తగిన ప్రాంతాల్లో యూ-టర్న్‌లు, పాదచారుల కోసం జీబ్రా క్రాసింగ్‌లు ఏర్పాటు చేస్తామని ప్రకటించడం స్వాగతించదగిన విషయం. ఈ నిర్ణయం ప్రజల సమస్యల పరిష్కారానికి దోహదపడుతుందని ఆశిద్దాం.అయితే, నిర్మాణ పనులు ప్రారంభించినప్పుడే ఈ విషయాన్ని ప్రజలకు స్పష్టంగా తెలియజేసి ఉంటే ఇంత స్థాయిలో అపోహలు, నిరసనలు, ఇబ్బందులు తలెత్తేవి కావు. అభివృద్ధి పనులతో పాటు ప్రజలతో నిరంతర సంభాషణ కూడా అంతే ముఖ్యమని ఈ సంఘటన తెలియజేస్తోంది.ఇకపై ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం అధికారులు, ప్రజాప్రతినిధులు కొన్ని అంశాలను పరిగణనలోకి తీసుకోవాలి. గతంలో ఉన్న కీలక క్రాసింగ్‌ల వద్ద అవసరమైన చోట యూ-టర్న్‌లు ఏర్పాటు చేయాలి. పాదచారుల భద్రత కోసం జీబ్రా క్రాసింగ్‌లు, ట్రాఫిక్ సిగ్నళ్లు ఏర్పాటు చేయాలి. రద్దీ కూడళ్ల వద్ద ట్రాఫిక్ పోలీసులను నియమించాలి. అక్రమ పార్కింగ్, ఆక్రమణలపై కఠిన చర్యలు తీసుకోవాలి. ముఖ్యంగా ప్రజల సూచనలను ఎప్పటికప్పుడు స్వీకరించి అవసరమైన మార్పులు చేయాలి.మిర్యాలగూడ మనందరిది. పట్టణ అభివృద్ధి ఎంత ముఖ్యమో, ప్రజల సౌకర్యం కూడా అంతే ముఖ్యం. ప్రజల మనోభావాలను గౌరవిస్తూ అభివృద్ధి పనులు కొనసాగితేనే అభివృద్ధి సంపూర్ణమవుతుంది.

"మిర్యాలగూడ మనందరిది... అందరూ బాగుంటే మనమందరం బాగుంటాం."

-- గుడిపాటి సైదులు బాబు



తేదీ: 29/07/2026న తుంగతుర్తి మీూా గౌరవ శ్రీ. మందుల సామేలు అన్న గారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో చిప్పలపల్లి జయశంకర్ ,నకిరేకంటి అంజయ్య , ఏర్పుల తాజేశ్వర్,చెడిపల్లి కాశీరాం , గూడపూరి ప్రభాకర్ మాదిగలు తదితరులు పాల్గొన్నారు... మీ మాచర్ల సైదులు మాదిగ వీూా జాతీయ నాయకులు






అన్వేషనేత్రం
RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

## సంపాదకీయం...

# విద్యార్థులకు తీర్పులు కాదు.. భరోసా కావాలి




పోటీ పరీక్షల ప్రశ్నాపత్రాల లీకేజీలు భారత విద్యా వ్యవస్థను వెంటాడుతున్న అతిపెద్ద సంక్షోభాల్లో ఒకటిగా మారాయి. ఏళ్ల తరబడి కష్టపడి చదివిన లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును క్షణాల్లో తలకిందులు చేసే ఈ దుర్వ్యవస్థకు కేవలం న్యాయపరమైన పరిష్కారాలు సరిపోవు. ప్రశ్నాపత్రం లీక్ అయిన తర్వాత ఫాస్ట్-ట్రాక్ కోర్టులు ఏర్పాటుచేసి నిందితులను వేగంగా శిక్షించడం అవసరమే అయినప్పటికీ, అది వ్యాధికి ఇచ్చే నొప్పి నివారణ మాత్ర మాత్రమే. అసలు వ్యాధి మాత్రం పరీక్షా వ్యవస్థలోని బలహీనతలు, జవాబుదారీతనం లోపించడం, లాభాపేక్షతో పెరిగిన అక్రమ నెట్‌వర్క్‌లు. వాటిని నిర్మూలించకపోతే సమస్య మళ్లీ మళ్లీ పునరావృతమవుతూనే ఉంటుంది. దేశంలో ప్రతి సంవత్సరం కోట్లాది మంది యువత ప్రభుత్వ ఉద్యోగాలు, ఉన్నత విద్యా ప్రవేశాలకోసం వివిధ పోటీ పరీక్షలు రాస్తున్నారు. ఈ పరీక్షలు వారి జీవితాలను నిర్ణయించే కీలక మలుపులు. అది ప్రతిభపై విశ్వాసానికి తూట్లు పొడవడం. నిజాయితీగా శ్రమించిన విద్యార్థిని, అక్రమ మార్గంలో ప్రశ్నాపత్రం సంపాదించిన వ్యక్తితో ఒకే స్థాయిలో నిలబెట్టడం. అంతకంటే పెద్ద అన్యాయం మరొకటి ఉండదు. ఇటీవలి కాలంలో దేశవ్యాప్తంగా పలు పరీక్షల విషయంలో లీకేజీలు, అవకతవకలు, పునఃపరీక్షలు, న్యాయపోరాటాలు సాధారణ వార్తలుగా మారిపోయాయి. పరీక్ష ముగిసిన తర్వాత ఫలితాల కోసం ఎదురుచూడటానికి బదులు, 'లీక్ జరిగిందా?', 'పరీక్ష రద్దవుతుందా?', 'మళ్లీ పరీక్ష ఉంటుందా?' అనే సందేహాలతో విద్యార్థులు గడపాల్సివస్తోంది. ఇది పరీక్షా వ్యవస్థపై ప్రజల్లో విశ్వాసం క్రమంగా క్షీణిస్తున్నదనే ప్రమాదకర సంకేతం. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఫాస్ట్-ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేయాలనే నిర్ణయం ప్రకటించడం స్వాగతించదగినదే. నేరస్థులకు శిక్ష తప్పదనే సందేశం వెళ్లాలి. విచారణలు సంవత్సరాల తరబడి సాగి నిందితులు శిక్ష తప్పించుకునే పరిస్థితి ఉండకూడదు. గతంలో శిక్షలు లేవా? చట్టాలు లేవా? ఉన్నా నేరాలు ఎందుకు ఆగలేదు? సమాధానం స్పష్టమే. సమస్య చట్టాల్లో కాదు; వాటి అమలులో, వ్యవస్థ నిర్వహణలో, పర్యవేక్షణలో ఉంది. ప్రశ్నాపత్రం లీక్ అనేది ఒక్క వ్యక్తి చేసే నేరం కాదు. ప్రశ్నాపత్రం తయారీ, ముద్రణ, భద్రత, రవాణా, నిల్వ, పంపిణీ, పరీక్షా కేంద్రాల నిర్వహణ -ఇలా అనేక దశల్లో వందలాది మంది పాల్గొంటారు. ఈ గొలుసులో ఒక్క లింకు బలహీనపడినా మొత్తం వ్యవస్థ కుప్పకూలుతుంది. అందువల్ల ప్రతి దశలో సాంకేతిక భద్రత, డిజిటల్ పర్యవేక్షణ, బాధ్యతల స్పష్టత, స్వతంత్ర ఆడిట్ వంటి సంస్కరణలు అత్యవసరం. మరో కీలక అంశం ప్రశ్నాపత్రాల లీకేజీల వెనుక ఉన్న అక్రమ ఆర్థిక వ్యవస్థ. ఒక ప్రశ్నాపత్రం లీక్ కావడం వెనుక లక్షల రూపాయలు కాదు, కొన్ని సందర్భాల్లో కోట్ల రూపాయల లావాదేవీలు జరుగుతున్నాయనే ఆరోపణలు తరచూ వినిపిస్తున్నాయి. కొందరు దీనిని లాభదాయకమైన వ్యాపారంగా మార్చుకున్నారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అలాంటప్పుడు కేవలం లీక్ చేసిన వ్యక్తిని అరెస్టు చేయడం సరిపోదు. ఈ అక్రమ నెట్‌వర్క్‌లకు ఆర్థికంగా మద్దతు ఇస్తున్న వారిని, కుమ్మక్కైన అధికారులను, సంబంధిత సంస్థలను కూడా వెలికితీసి కఠినంగా శిక్షించాలి. అక్రమంగా సంపాదించిన ఆస్తులను స్వాధీనం చేసుకోవడం, సంస్థలను బ్లాక్‌లిస్ట్ చేయడం వంటి చర్యలు కూడా అవసరం. ఈ సంక్షోభంలో ఎక్కువ నష్టపోతున్నవారు విద్యార్థులే. ఒక పరీక్ష కోసం నెలలు, సంవత్సరాల పాటు సిద్ధమవుతారు. కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులను భరిస్తూ కోచింగ్ ఫీజులు చెల్లిస్తాయి. ఉద్యోగం కోసం వయోపరిమితి దగ్గరపడుతున్న అభ్యర్థులకు ప్రతి పరీక్ష అమూల్యమైన అవకాశం. అలాంటి సమయంలో పరీక్ష రద్దు కావడం అంటే వారి జీవితంలో ఒక సంవత్సరం వెనక్కి వెళ్లినట్టే. ఈ మానసిక ఒత్తిడి, ఆర్థిక నష్టం, సమయ నష్టానికి ఎలాంటి పరిహారం ఉండదు. కోర్టు తీర్పు వచ్చినా, నిందితులకు శిక్ష పడినా, విద్యార్థి కోల్పోయిన సమయం తిరిగి రాదు. ఇప్పటికైనా వ్యవస్థాగత సంస్కరణలను అత్యున్నత ప్రాధాన్యంగా తీసుకోవాలి. పరీక్షల నిర్వహణకు స్వతంత్ర పర్యవేక్షణ వ్యవస్థను ఏర్పాటు చేయాలి. ప్రశ్నాపత్రాల భద్రతకు అంతర్జాతీయ ప్రమాణాలు అమలు చేయాలి. కృత్రిమ మేధస్సు, డిజిటల్ ట్రాకింగ్, బహుళస్థాయి ఎన్‌క్రిప్షన్ వంటి ఆధునిక సాంకేతికతను వినియోగించాలి. ప్రతి పరీక్ష అనంతరం భద్రతా ఆడిట్ తప్పనిసరి చేయాలి. పరీక్షా సంస్థలు పారదర్శకంగా వ్యవహరించాలి. అనుమానాలు తలెత్తిన ప్రతిసారీ విద్యార్థులకు స్పష్టమైన సమాచారం అందించాలి. దేశ భవిష్యత్తు యువత చేతుల్లో ఉందని ప్రతి ప్రభుత్వం చెబుతుంది. అయితే యువత ప్రతిభను కాపాడే పరీక్షా వ్యవస్థను నిర్మించడం కూడా అంతే ముఖ్యమైన బాధ్యత. కష్టపడి చదవడం కంటే అక్రమ మార్గాలు వెతికే సంస్కృతి పెరిగే ప్రమాదం ఉంది. అది కేవలం విద్యా వ్యవస్థకే కాదు, దేశ నైతిక విలువలకు కూడా ముప్పు. అందుకే ఇప్పుడు అవసరమైంది ఫాస్ట్-ట్రాక్ కోర్టులు మాత్రమే కాదు; ఫాస్ట్-ట్రాక్ సంస్కరణలు కూడా. నేరం జరిగిన తర్వాత శిక్షించడం కంటే, నేరం జరగకుండా వ్యవస్థను నిర్మించడం ప్రభుత్వ అసలు విజయంగా నిలుస్తుంది. విద్యార్థులు కోరుకుంటున్నది ఆలస్యమైన న్యాయం కాదు; పరీక్షా హాల్లోకి అడుగుపెట్టిన ప్రతి అభ్యర్థి తన ప్రతిభతోనే విజయం సాధిస్తాడనే అచంచలమైన విశ్వాసం. ఆ విశ్వాసాన్ని పునరుద్ధరించగలిగితేనే విద్యా వ్యవస్థపై ప్రజల నమ్మకం నిలుస్తుంది. లేకపోతే ఫాస్ట్-ట్రాక్ కోర్టుల తీర్పులు వస్తూనే ఉంటాయి, కానీ ప్రశ్నాపత్రాల లీకేజీలు కూడా ఆగకుండా కొనసాగుతూనే ఉంటాయి. దేశ భవిష్యత్తును కాపాడాలంటే న్యాయాన్ని వేగవంతం చేయడం సరిపోదు; వ్యవస్థను సరిదిద్దే ధైర్యం ప్రభుత్వానికి ఉండాలి.

## బోయినిపల్లి తండాలో ఘనంగా తీజ్ పండుగ వేడుకలు -- అదిరిపోయిన ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య గారి డాన్స్

యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలం బోయినిపల్లి తండాలో బంజారా సంప్రదాయాలకు ప్రతీకగా నిర్వహించిన తీజ్ పండుగ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య గారు సర్పంచ్ భూక్య రజిత రమేష్ నాయక్ ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా తండా మహిళలు, యువతులు సంప్రదాయ బంజారా వస్త్రధారణలో తీజ్ పండుగ ప్రత్యేక నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించగా, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య గారు తండా ప్రజలతో కలిసి సంప్రదాయ నృత్యంలో పాల్గొని సందడి చేశారు. ఆయన తండా వాసులతో కలిసి ఉత్సాహంగా నృత్యం చేయడం అక్కడి ప్రజలను ఎంతగానో ఆకట్టుకుంది. స్థానికులు ఆనందోత్సాహాలతో ఆయనకు ఘన స్వాగతం పలికి, ప్రేమాభిమానాలను చాటుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య గారు మాట్లాడుతూ, తీజ్ పండుగ బంజారా సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే గొప్ప పండుగ అని అన్నారు. ప్రకృతిని ఆరాధిస్తూ, కుటుంబ సౌభాగ్యం, సుఖశాంతి, మంచి వర్షాలు, సమృద్ధి పంటల కోసం మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఈ పండుగను జరుపుకోవడం



విశిష్ట సంప్రదాయమని పేర్కొన్నారు..తెలంగాణ ప్రభుత్వం గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, వారి ఆచార వ్యవహారాలను భావితరాలకు అందించే దిశగా అనేక కార్యక్రమాలు చేపడుతోందని తెలిపారు. తండాల అభివృద్ధితో పాటు విద్య, వైద్యం, తాగునీరు, రహదారులు, విద్యుత్, ఉపాధి వంటి అన్ని రంగాల్లో గిరిజన ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని అన్నారు. తీజ్ పండుగ సందర్భంగా నాయకుని తండా ప్రజలందరికీ హృదయపూర్వక శు భాకాంక్షలు తెలియజేస్తూ, ప్రతి కుటుంబంలో ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం, సుఖసంతోషాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గిరిజన సంఘాల ప్రతినిధులు, మహిళలు, యువత, తండా పెద్దలు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# రెండు అమెరికా కంపెనీలకు భారత సంతతి సిఇఓల నియామకం

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్1బి వీసా నియమాలను కఠినతరం చేస్తున్న నేపథ్యంలో అక్కడి కంపెనీలు మాత్రం సిఇఓ స్థానాలకు భారతీయుల వైపే మొగ్గుచూపుతున్నాయి. తాజాగా అమెరికాలోని రెండు పెద్ద కంపెనీలు భారత సంతతికి చెందిన సిఇఓ (చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్)లను నియమించాయి. దీనిలో మొదటి కంపెనీ అమెరికా టెలికాం దిగ్గజం టిమొబైల్, ఈ కంపెనీకి నవంబర్ 1 నుండి 55 ఏళ్ల శ్రీనివాస్ శ్రీని గోపాలన్ సిఇఓగా బాధ్యతలు చేపట్టనున్నారు. రెండో కంపెనీ చికాగో %ళౌరి% ముంబై: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్1బి వీసా నియమాలను కఠినతరం చేస్తున్న నేపథ్యంలో అక్కడి కంపెనీలు మాత్రం సిఇఓ స్థానాలకు భారతీయుల వైపే మొగ్గుచూపుతున్నాయి. తాజాగా

చందా తెలంగాణ వార్తలు వీడియో వార్తలు సేవ ఆంధ్రప్రదేశ్ వార్తలు ఆధ్యాత్మిక పుస్తకాలు ఆన్‌లైన్ వార్తల వీడియోలు స్థానిక టూర్ ప్యాకేజీలు టిమొబైల్ సిఇఓగా శ్రీనివాస్ ఐఐఎం అహ్మదాబాద్ అలుమ్నస్ గోపాలన్, ప్రస్తుతం టిమొబైల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్‌గా పని చేస్తున్నారు. 2020 నుండి కంపెనీని నడిపించిన మైక్ సీవర్ట్, కొత్తగా రూపొందించిన వైస్ చైర్మన్ స్థానంలోకి మారుతున్నారు. టిమొబైల్ తదుపరి సిఇఓగా బాధ్యతలు చేపట్టడం గౌరవంగా భావిస్తున్నానని గోపాలన్ లింక్డ్ఇన్‌లో ప్రకటించారు. వినియోగదారులకు కొత్త రీతిలో సేవలందించడానికి సాహసోపేత మార్పులు చేయడం తనకెంతో ఇష్టమైందని అన్నారు. గోపాలన్ వృత్తి జీవితంలో అనేక దేశాలు, రంగాలలో పనిచేసిన అనుభవం ఉంది. హిందుస్తాన్ యూనిలివర్‌లో మేనేజ్‌మెంట్ ట్రైనీగా ప్రారంభించి, భారతి ఎయిర్‌టెల్, వోడాఫోన్, కాపిటల్ వన్, డాయ్చ్ టెలికాం వంటి కంపెనీల్లో సీనియర్ పాత్రలు నిర్వహించారు. జర్మనీలో మొబైల్ మార్కెట్ షేర్ రికార్డు సాధించి, ఫైబర్ నెట్‌వర్క్‌ను కోట్ల హోమ్‌లకు విస్తరించారు. టిమొబైల్‌లో 5జి, ఎఐ, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ కార్యక్రమాలను నడిపించారు. ఈ సందర్భంగా సీవర్ట్ మాట్లాడుతూ.. గోపాలన్‌ను అత్యంత నై పుణ్యవంతుడు,





అమెరికాలోని రెండు పెద్ద కంపెనీలు భారత సంతతికి చెందిన సిఇఓ (చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్)లను నియమించాయి. దీనిలో మొదటి కంపెనీ అమెరికా టెలికాం దిగ్గజం టిమొబైల్, ఈ కంపెనీకి నవంబర్ 1 నుండి 55 ఏళ్ల శ్రీనివాస్ శ్రీని గోపాలన్ సిఇఓగా బాధ్యతలు చేపట్టనున్నారు.

రెండో కంపెనీ చికాగో కేంద్రంగా ఉన్న బేవరేజ్ దిగ్గజం మోల్సన్ కూర్స్, దీనికి రాహుల్ గోయల్ (49) అక్టోబర్ 1 నుండి కొత్త సిఇఓగా బాధ్యతలు స్వీకరించనున్నారు. – 'మిత్ర మండలి' అందరినీ నవ్విస్తుంది మరిన్ని కనుగొనండి సాంకేతిక గాడ్జెట్లు ప్రభుత్వ ఉద్యోగాలకు కోచింగ్ ఈ-పేపర్ చందా ఈ-పేపరు అద్భుత అవగాహనతో ఉన్న వ్యక్తి అని పేర్కొన్నారు. %ూశ్రీంశీ =ఖుం% – 'మిత్ర మండలి' అందరినీ నవ్విస్తుంది మోల్సన్ కూర్స్ సిఇఓగా రాహుల్ అమెరికాలో బేవరేజ్ దిగ్గజం మోల్సన్ కూర్స్ రాహుల్ గోయల్‌ను అక్టోబర్ 1 నుండి నూతన అధ్యక్షుడు, సిఇఓగా నియమించింది. 49 ఏళ్ళ గోయల్, గేవిన్ హాటర్స్‌లే స్థానంలో బాధ్యతలు చేపడుతున్నారు. భారతీయుడైన గోయల్ మైసూర్‌లో ఇంజనీరింగ్ చదివి, డెన్వర్‌లో బిజినెస్ స్టడీస్ కోసం అమెరికాకు వెళ్లారు. గోయల్‌కు అమెరికా, బ్రిటన్, భారత్‌లో కూర్స్, మోల్సన్ బ్రాండ్లలో అనుభవం ఉంది. మోల్సన్ కూర్స్ బోర్డు చైర్మన్ డేవిడ్ కూర్స్ మాట్లాడుతూ, సిఇఓ వారసత్వ ప్రక్రియ తర్వాత రాహుల్ సరైన అనుభవం, విజన్ సంస్థ తదుపరి వృద్ధికి దోహదం చేస్తుందని స్పష్టమైందని అన్నారు.

అన్వేషనేత్రం
RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

## బిజినెస్..



యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలం హాజీపూర్ గ్రామ మాజీ సర్పంచ్ శ్రీమతి కవిత వెంకటేష్ గారి తండ్రి మరణించగా, యాదగిరిగుట్ట మండలం జంగపల్లి గ్రామంలోని వారి నివాసంలో నిర్వహించిన అంత్యక్రియల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం, కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ విషాద సమయంలో ధైర్యంగా ఉండాలని వారికి సూచిస్తూ, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.




అర్హులందరికీ సంక్షేమం...
ఇదే మా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ధ్యేయం.

# సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

### డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా, వైరల్ జ్వరాల నివారణకు పరిశుభ్రతే మార్గం

### జ్వరం వస్తే స్వయంగా మందులు వాడొద్దు..వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిని ఆశ్రయించాలి

### ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ముత్తేనేని గౌరీ ప్రసాద్

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో సత్యనారాయణ,**

మణుగూరు, జూలై 30 (అన్వేషనేత్రం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం, వర్షాకాలంలో డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా, వైరల్ జ్వరాలు, టైఫాయిడ్, విరేచనాలు తదితర సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశాలు ఎక్కువగా ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు పాటించాలని మణుగూరులోని ప్రభుత్వ ఏరియా 100 పడకల ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ముత్తేనేని గౌరీ ప్రసాద్ సూచించారు. గురువారం ఆసుపత్రిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వర్షాకాలంలో దోమల ద్వారా వ్యాపించే వ్యాధులు ఎక్కువగా నమోదవుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆయన తెలిపారు. ఇంటి చుట్టుపక్కల నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని, పూల కుండీలు, కూలర్లు, పాత టైర్లు, కొబ్బరి చిప్పలు వంటి వాటిలో నీరు నిల్వ ఉంటే వెంటనే తొలగించాలని సూచించారు. దోమతెరలు, దోమల నివారణ మందులు వినియోగించడంతో పాటు పూర్తి చేతుల దుస్తులు ధరించడం ద్వారా కూడా దోమల కాటుకు దూరంగా ఉండవచ్చని పేర్కొన్నారు. ప్రజలు తప్పనిసరిగా మరిగించి చల్లార్చిన లేదా శుద్ధి చేసిన తాగునీటినే వినియోగించాలని, తాజాగా తయారు చేసిన వేడి ఆహారాన్ని మాత్రమే తీసుకోవాలని సూచించారు. బహిరంగ ప్రదేశాల్లో విక్రయించే అపరిశుభ్రమైన ఆహార పదార్థాలను వీలైనంత వరకు నివారించాలని తెలిపారు. వ్యక్తిగత పరిశు భ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను పాటించడం ద్వారా అనేక సీజనల్ వ్యాధులను నివారించవచ్చని అన్నారు.



జ్వరం, తీవ్రమైన తలనొప్పి, శరీర నొప్పులు, కీళ్ల నొప్పులు, దగ్గు, వాంతులు, విరేచనాలు వంటి లక్షణాలు కనిపిస్తే స్వయంగా మందులు వాడకుండా వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించి వైద్యుల సూచనల మేరకు పరీక్షలు చేయించుకుని చికిత్స పొందాలని సూచించారు. ముఖ్యంగా పిల్లలు, గర్భిణీలు, వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. వర్షాకాలంలో చిన్నపాటి నిర్లక్ష్యం కూడా పెద్ద ఆరోగ్య సమస్యలకు దారితీసే అవకాశం ఉందని డాక్టర్ గౌరీ ప్రసాద్ హెచ్చరించారు. పరిశుభ్రమైన పరిసరాలు, సురక్షితమైన ఆహారం, స్వచ్ఛమైన తాగునీరు, దోమల నివారణ చర్యలను తప్పనిసరిగా పాటిస్తే చాలా వరకు సీజనల్ వ్యాధులను నివారించవచ్చని చెప్పారు. ప్రజలు ఆరోగ్య సమస్యలు తలెత్తిన వెంటనే ప్రభుత్వ ఆసుపత్రులను ఆశ్రయించి అందుబాటులో ఉన్న ఉచిత వైద్య సేవలను వినియోగించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యం

### టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ నివేదిత

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూలై 30( అన్వేషనేత్రం):**



పట్టణంలో మౌలిక సదుపాయాల మెరుగుదలకు ప్రాధాన్యం ఇస్తున్నట్లుమాజీ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత, అన్నారు. గురువారం పట్టణంలోని 26 వ వార్డు రెడ్డి హాస్టల్ సమీపంలో మున్సిపల్ జనరల్ ఫండ్ రూ. 5 లక్షల తో సిసి డ్రైన్ కు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు





మాట్లాడుతూ మున్సిపాలిటీ నిధుల కొరత ఉన్న వార్డులలోని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు ప్రాధాన్యతనిస్తూ రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి వంటి అభివృద్ధి పనులను దశలవారీగా చేపడుతున్నామని తెలిపారు. సీసీ డ్రైన్ నిర్మాణంతో వర్షాకాలంలో నీటి నిల్వ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని, ప్రజలకు ఇబ్బందులు తగ్గుతాయని అన్నారు. అలాగే ప్రజల నుంచి వచ్చే ప్రతి సమస్యను అర్హత మేర పరిష్కారం చేస్తున్నట్లు పేర్కొన్నారు. పట్టణ అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో 26వ వార్డు కౌన్సిలర్ పాలగాని మాధవికృష్ణ, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు వెలుగు వెంకన్న, కౌన్సిలర్లు పిల్లల భవానీ రమేష్, వల్దాస్ దేవేందర్, నాయకులు దండా రవీందర్ రెడ్డి, కోలా నాగరాజు, తండ వెంకన్నతో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఆగస్టు 1 మహాధర్నాకు తరలిరండి

### ఉద్యోగ, ఉపాధ్యాయుల హక్కుల సాధనకు ఐక్య పోరాటం అవసరం: తపస్ నేతలు

**నల్లగొండ, జులై 30 (అన్వేషనేత్రం ప్రతినిధి):**

ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ఆగస్టు 1న హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) ఆధ్వర్యంలో నిర్వహించనున్న మహాధర్నాను విజయవంతం చేయాలని తపస్ నల్గొండ జిల్లా అధ్యక్షుడు భాస్కర్‌గౌడ్, కార్యదర్శి రేణికుంట్ల రాజశేఖర్ పిలుపునిచ్చారు. జిల్లా కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో భాస్కర్‌గౌడ్ మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం, వేతన సవరణ సంఘం (పీఆర్‌సీ) అమలు, కరవు భత్యాల విడుదల కోసం ఉద్యోగ, ఉపాధ్యాయులు ఐక్యంగా ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో పోరాటాల ద్వారానే సమస్యలను




పరిష్కరించుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు. తపస్ రాష్ట్ర శాఖ ప్రకటించిన దశలవారీ ఉద్యమ కార్యాచరణలో భాగంగా తుది దశ పోరాటంగా ఈ మహాధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పింఛనుదారులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ఐక్యతను ప్రభుత్వానికి చాటాలని కోరారు. రేణికుంట్ల రాజశేఖర్ మాట్లాడుతూ ఎన్నికల హామీల మేరకు ప్రభుత్వం వెంటనే పాత పింఛను విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే 317 జీవో బాధితుల సమస్యల పరిష్కారానికి 190 జీవో కింద దరఖాస్తు చేసుకున్న అర్హులైన ఉద్యోగ, ఉపాధ్యాయులందరికీ వెంటనే బదిలీ స్థానాల్లో విధులు నిర్వహించే అవకాశం కల్పించాలని కోరారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం నిర్వహించే మహాధర్నాకు ప్రతి ఒక్కరూ తరలిరావాలని వారు విజ్ఞప్తి చేశారు.



తుంగతుర్తి నియోజకవర్గం

ఈరోజు సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండల పరిధిలో తాటిపాముల గ్రామం లో తెలంగాణ ఉద్యమకారుడు మక్బుల్ గారు మరణించిన విషయం తెలిసి వారి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి వారి చిత్ర పటానికి పూలు వేసి ఘననివాళులర్పించి వారి కుటుంబానికి 20వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేసి మీ కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చిన,

తుంగతుర్తి శాసనసభ్యులు
గౌరవ శ్రీ మందుల సామేలు గారు

# గురు పౌర్ణమి వేళ గురుస్వాములకు ఘన గౌరవం

### నల్లగొండ బీట్ మార్కెట్‌లో ఆధ్యాత్మిక సందడి





**నల్లగొండ, జులై 30 (అన్వేషనేత్రం ప్రతినిధి):**

గురు పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని నల్లగొండ బీట్ మార్కెట్‌లోని శ్రీ వాసవిమాత, శ్రీ ఉమామహేశ్వరస్వామి సహిత శ్రీ రామకోటి స్థూప దేవాలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయంలోని అయ్యప్ప స్వామి సన్నిధాన మండపంలో వనమా బాలరాజు అయ్యప్ప గురుస్వామిని ఆలయ ధర్మకర్తల గౌరవ సభ్యులు, భక్తులు ఘనంగా సన్మానించారు. దివ్యజీవన సంఘం అధ్యక్షులు శివకోటి నెహ్రూను కూడా సంఘ సభ్యులు, ఆలయ కమిటీ ప్రతినిధులు సత్కరించారు. భక్తి భావంతో జరిగిన ఈ కార్యక్రమానికి ఆలయ ధర్మకర్తల సభ్యులు, దివ్యజీవన సంఘ ప్రతినిధులు, అయ్యప్ప భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. రేపాల భద్రాద్రి రాములు, గుడిపాటి సత్యనారాయణ, బండారు వెంకటేశ్వర్లు, వనమా మనోహర్, ఉప్పల కమలాకర్, దాచేపల్లి నైమిష, వనమా నర్సింహా, కందుకూరి జయమ్మ, ఓరుగంటి లలిత తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగస్వాములైన భక్తులు, సంఘ సభ్యులకు ఆలయ కమిటీ ధన్యవాదాలు తెలిపింది. తాత్కాలిక కమిటీ సమన్వయకర్తగా రేపాల భద్రాద్రి రాములు, సహ సమన్వయకర్తలుగా గుడిపాటి సత్యనారాయణ, జగిని శరత్ బాబు, అర్రూరు సత్యనారాయణ, గజవెల్లి సత్తయ్య, తాళ్లపల్లి శ్రీనివాసులు వ్యవహరించారు.

# బీసీల సంక్షేమ హక్కులను సాధించుకుందాం

### ఒబీసీ 11వ జాతీయ మహాసభ పోస్టర్ ఆవిష్కరణ

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూలై :30 ( అన్వేషనేత్రం):**

బీసీలంతా ఏకమై మేమెంతో మాకు అంతా నే డిమాండ్ తో ముందుకెళ్లాలని ఐక్యతతో పోరాటాలు చేసి మనకు రావాల్సిన వాటాను మన హక్కులను మన సంక్షేమాన్ని సాధించుకోవాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు చలమల్ల నర్సింహ అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద ఓబీసీ జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఆగస్టు ఏడో తారీఖున బెంగళూరు పట్టణంలో జరిగే ఓ బి సి 11వ మహాసభకు సంబంధించిన వాల్ పోస్టర్ ను బీసీ సంక్షేమ సంఘం జిల్లా శాఖ



ఆధ్వర్యంల ఆవిష్కరించారు. అనంతరం బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు చలమల్ల నర్సింహ మాట్లాడుతూ ఆగస్టు ఏడో తారీఖున బెంగళూరు పట్టణంలో జాతీయస్థాయిలో ఓబిసి జాతీయ 11వ మహాసభ నిర్వహించడం జరుగుతుందని, దేశంలోని అన్ని రాష్ట్రాల నుండి బీసీ ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యేలు ఎంపీలు ముఖ్యమంత్రులు రాజకీయ పార్టీలకు అతీతంగా అన్ని పార్టీల బీసీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొంటారని తెలిపారు. ఈ సభలో జనాభాలో 50% ఉన్న బీసీలకు చట్టసభలలో రాజకీయ రిజర్వేషన్లు 50 శాతం కల్పించాలని, పార్లమెంటులో బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటుఎబ బిల్లు పెట్టాలని, కేంద్రం చట్టసభలలో మహిళలకు ఇచ్చే 33% రిజర్వేషన్ లలో బీసీ మహిళలకు కూడా 50% రిజర్వేషన్ కల్పించాలని తదితర అంశాలను తీర్మానించి చర్చించడం జరుగుతుందని చెప్పారు. 80 సంవత్సరాల స్వాతంత్రంలో బీసీల ఓట్లను వేసుకొని అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీ ఉక్కు పాదంతో అసివేస్తున్నారని, బీసీలను ఓట్లు వేసే యంత్రాల్లాగానే ఉపయోగించు కుంటున్నారని, అన్నారు. బీసీలంతా పెద్ద ఎత్తున ఈమహాసభకు తరలి వెళ్లి ఐక్యతను చాటి ప్రభుత్వాలు దిగివచ్చే విధంగా సభను విజయవంతం చేసుకోవాలని , సూర్యాపేట జిల్లా నుండి కూడా పెద్ద ఎత్తున బిసి అన్ని వర్గాల ప్రజలు తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం రాష్ట్ర నాయకులు బూర మన్సూర్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి భూపతి నారాయణ గౌడ్, విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు నిద్ర సంపత్ నాయుడు, తండ అంజయ్య గౌడ్,కందాల భాస్కర్, కోడి లింగ యాదవ్ , యేలే సత్యనారాయణ, యేలుగురి రామ్మూర్తి గౌడ్,పూన్న వెంకన్న, బైరు విజయ్ కృష్ణ, బడుగు లక్ష్మీనారాయణ, భీమనపల్లి వెంకటేశ్వర్లు, కోడిదల రాంబాబు, బంటు నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులకు ఘన వీడ్కోలు

### సేవలు చిరస్మరణీయమన్న జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

నల్గొండ, జులై 30 (అన్వేషనేత్రం ప్రతినిధి): జిల్లా పోలీసు శాఖలో సుదీర్ఘకాలం పాటు నిబద్ధత, నిజాయితీ, క్రమశిక్షణతో విధులు నిర్వర్తించి పదవీ విరమణ పొందిన ముగ్గురు పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ ఘనంగా సన్మానించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఏఎస్సై ఎన్. ప్రభాకర్, ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ బి. మోహన్‌రావు, హెడ్ కానిస్టేబుల్ ఎండీ హిదాయత్ అలీలను ఎస్పీ శాలువాలు కప్పి, జ్ఞాపికలు అందజేసి, పుష్పగుచ్ఛాలతో సత్కరించారు. వారి సేవలను ప్రశంసిస్తూ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు ఉద్యోగం కేవలం ఒక వృత్తి కాదని, ప్రజల రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణ కోసం అంకితభావంతో నిర్వహించే బాధ్యతాయుతమైన సేవ అని పేర్కొన్నారు. ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ ప్రజలకు సేవలందించిన పదవీ విరమణ పొందిన అధికారులు యువ పోలీసు సిబ్బందికి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. పదవీ విరమణ అనేది ఉద్యోగ జీవితానికి ముగింపు కాదని, కొత్త జీవిత అధ్యాయానికి ఆరంభమని ఎస్పీ అన్నారు. ఇకపై కుటుంబ సభ్యులతో సంతోషంగా, ఆరోగ్యంగా జీవిస్తూ తమ అనుభవాలను సమాజానికి అందించాలని ఆకాంక్షించారు. పోలీసు శాఖతో వారి అనుబంధం ఎప్పటికీ కొనసాగుతుందని, అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. పదవీ విరమణ పొందిన అధికారులు తమ విధి నిర్వహణలో సహకరించిన ఉన్నతాధికారులు, సహచర సిబ్బంది, కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రమేష్, పరిపాలన అధికారి శివ ప్రసాద్, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ సంతోష్, రిజర్వ్ సబ్ ఇన్‌స్పెక్టర్ జంగయ్య, జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు జయరాజు, పోలీసు సిబ్బంది, పదవీ విరమణ పొందిన అధికారుల కుటుంబ సభ్యులు పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలిపారు.



# ప్రజల గుమ్మం వద్దకే సంక్షేమ ఫలాలు చేరవేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి..**

**చంద్రుగొండ మండలంలో రూ.1.25 కోట్ల**

**అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

**పూరి గుడిసెలు లేని రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దుతాం**

**రాష్ట్రవ్యాప్తంగా 7 లక్షల ఇందిరమ్మ గృహాల నిర్మాణం చేపట్టాం**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో సత్యనారాయణ**

**చంద్రగొండ జులై 30 (అన్వేషనేత్రం)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలంలో విస్తృతంగా పర్యటించి 1.25 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ అంకిత్, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. మంత్రి ముందుగా మంగయ్య బంజార గ్రామంలో రూ.45 లక్షల వ్యయంతో మంగయ్య బంజారు--గానుగపాడు రహదారిపై గ్రావెల్ రోడ్డు, కల్వర్టు నిర్మాణం, ఇల్లంగి బాబు ఇంటి నుండి కాజ్‌వే వరకు సీసీ రోడ్డు, కాజ్‌వే నుండి గానుగపాడు రహదారి వరకు రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గ్రామానికి 24 ఇందిరమ్మ గృహాలను మంజూరు చేసినట్లు ప్రకటించారు. అనంతరం పొకలగూడెం గ్రామంలో రూ.60 లక్షల వ్యయంతో నాలుగు సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. యాసం లక్ష్మి ఇంటి నుండి మలిశెట్టి జానకమ్మ, కందికొండ కుమారి ఇంటి వరకు, బానోతు నరసింహా ఇంటి నుండి ఇస్లావత్ రాందాస్, గుగులోతు మంగిత్య ఇంటి వరకు, ఆర్ అండ్ బి రోడ్డు నుండి పెండయ్య ఇంటి మీదుగా పద్దం రాముడు ఇంటి వరకు, గోపు చంద్రయ్య ఇంటి నుండి వాటర్ ట్యాంక్ వరకు సీసీ రోడ్ల నిర్మాణ పనులు చేపట్టనున్నారు. గ్రామానికి ఇప్పటికే 77 ఇందిరమ్మ గృహాలను మంజూరు చేసినట్లు మంత్రి తెలిపారు. గ్రామంలో మిగిలిన అంతర్గత రహదారుల అభివృద్ధికి కూడా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. తదుపరి రావికంపాడు గ్రామంలో రూ.20 లక్షల వ్యయంతో రాచర్ల వెంకటేశ్వర్లు ఇంటి నుండి యూపీ పాఠశాల వరకు, అనుముల ముత్తయ్య ఇంటి నుండి శ్రీరాములు రామారావు ఇంటి వరకు సీసీ రోడ్ల నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, ప్రజల సంక్షేమం, గ్రామీణాభివృద్ధి, మహిళా సాధికారత, యువతకు ఉపాధి కల్పన లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పారదర్శకంగా పాలన సాగిస్తోందన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని రూ.8.21 లక్షల కోట్ల అప్పులతో వదిలి వెళ్లినప్పటికీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తోందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్లలోనే 72 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసి, ఇటీవల మరో 16 వేల ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసినట్లు తెలిపారు. మహిళల ఆర్థిక సాధికారతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ స్వయం సహాయక సంఘాలకు రూ.70 వేల కోట్ల వడ్డీలేని రుణాలను మంజూరు చేశామని, మహిళలు స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా బలోపేతం కావడానికి ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. అర్హులైన కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయడంతో పాటు పేదలకు నాణ్యమైన సన్నబియ్యాన్ని అందిస్తున్నామని, మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, రైతు సంక్షేమ కార్యక్రమాలు, సామాజిక భద్రతా పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. ఇందిరమ్మ గృహాల పథకం కింద తొలి విడతలో రాష్ట్రవ్యాప్తంగా 4.50 లక్షల గృహాలు, రెండో విడతలో మరో 2.50 లక్షల గృహాలు మంజూరు చేసి మొత్తం 7 లక్షల ఇందిరమ్మ గృహాల నిర్మాణాన్ని చేపట్టామని మంత్రి తెలిపారు. హైదరాబాద్ నగరంలో ప్రత్యేకంగా లక్ష ఇందిరమ్మ గృహాలను మంజూరు చేసినట్లు



వెల్లడించారు. రాష్ట్రంలో ఒక్క పేద కుటుంబం కూడా పూరి గుడిసెలో నివసించకుండా ప్రతి అర్హ కుటుంబానికి శాశ్వత గృహాన్ని అందించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో సీసీ రోడ్లు, అంతర్గత రహదారులు, కల్వర్టులు, తాగునీటి సదుపాయాలు, ఇతర మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. చంద్రుగొండ మండలంలో చేపట్టిన అభివృద్ధి పనులు ప్రజల జీవన ప్రమాణాలను మరింత మెరుగుపరుస్తాయని తెలిపారు. ఈ సందర్భంగా అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ మాట్లాడుతూగత స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో మంగయ్య బంజార గ్రామం మొదటగా ఏకగ్రీవంగా ఎంపిక అయ్యిందని తెలిపారు. అప్పటి నుంచి గ్రామంలో మౌలిక వసతుల కల్పన, సీసీ రోడ్లు, తాగునీటి సదుపాయాలు, గృహ నిర్మాణం తదితర అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతంగా అమలు చేస్తున్నామని చెప్పారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రత్యేక చొరవతో చంద్రుగొండ మండలానికి పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు మంజూరవుతున్నాయని, ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని పనులను కూడా చేపడతామని తెలిపారు. జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ చంద్రుగొండ మండలంలో ఇందిరమ్మ గృహాల కోసం పూరి గుడిసెల సర్వే పూర్తయిందని తెలిపారు. అర్హుల గుర్తింపు ప్రక్రియ ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం పారదర్శకంగా కొనసాగుతోందన్నారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని సీజనల్ వ్యాధుల నివారణకు ప్రతి శుక్రవారం "ఫ్రైడే--డ్రై డే" కార్యక్రమాన్ని నిర్వహిస్తూ గ్రామాల్లో పారిశుధ్య చర్యలు చేపడుతున్నామని తెలిపారు. నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవడం, దోమల నివారణ, తాగునీటి పరిశుభ్రత, ప్రజల్లో ఆరోగ్య అవగాహన కల్పనకు అన్ని శాఖల సమన్వయంతో చర్యలు చేపడుతున్నామని వివరించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను నిర్ణీత గడువులో పూర్తి చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు జిల్లా యంత్రాంగం కట్టుబడి పనిచేస్తోందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, కొత్తగూడెం ఆర్డీవో మధు, చంద్రుగొండ తాసిల్దార్ జగదీశ్వర ప్రసాద్, పంచాయతీ అధికారి అనూష, గృహ నిర్మాణ శాఖ పిడి,స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# లీలా హాస్పిటల్ ను ప్రారంభించిన...ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్

**-తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్యం ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి**

**అత్యధిక వైద్య సేవలు మన మిర్యాలగూడలో..డాక్టర్**



**ఎల్ఎన్వి.రాజేష్ రెడ్డి**

**మిర్యాలగూడ,అన్వేషనేత్రం :**

మిర్యాలగూడ పట్టణంలోని డాక్టర్స్ కాలనీలో గురువారం లీలా హాస్పిటల్ ను ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి,ఎమ్మెల్సీ శంకర్ నాయక్ లు పాల్గొని రిబ్బన్ కట్ చేసి





ప్రారంభించారు.అనంతరం వారు మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.హాస్పిటల్ యజమాన్యం మాట్లాడుతూ మిర్యాలగూడ డివిజన్ ప్రజలకు మెరుగైన అత్యాధునిక వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా తక్కువ ఖర్చుతో లీలా హాస్పిటల్ లో వైద్యం అందిస్తుందని అన్నారు.మిర్యాలగూడ ప్రాంత ప్రజలు సుదూర నగరాలకు వెళ్లకుండా హైదరాబాద్ కార్పొరేట్ హాస్పిటల్ లకు దీటుగా మైక్రోస్కోప్ పరికరాలతో రోగి సమస్యను గుర్తించిన తర్వాతే ట్రీట్మెంట్ ప్రారంభిస్తామని అన్నారు. ఆరోగ్యశ్రీ,ఈహెచ్ఎస్ ఇన్సూరెన్స్ ఉన్న లబ్ధిదారులకు క్యాష్ లెస్ సౌకర్యం కలదు.నిపుణులైన వైద్య బృందం 24 గంటలు లీలా హాస్పిటల్ లో అందుబాటులో ఉన్నారని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చిలుకూరు సుధా బాలకృష్ణ,వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్,జిల్లా కిసాన్ సేల్ అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి,కాంగ్రెస్ నాయకులు,లీలా హాస్పిటల్స్ యాజమాన్యం డాక్టర్ ఎల్.ఎన్.వి. రాజేష్ రెడ్డి,




బొబ్బలి వెంకట్రాంరెడ్డి(టామ్ రెడ్డి),మందడి సైదిరెడ్డి,జూకూరి చైతన్య రాజు,డాక్టర్..కె.సుధాకర్,ధనావత్ రంగ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన చట్టాలు పనిచేయని గిరిజన జిల్లా

**హైడ్రా కొత్తగూడెం వచ్చేది ఎప్పుడో ? అక్రమాలు కూల్చేదెప్పుడో ?**

**కండ్లుండి చూడలేని కన్నెత్తి చూడని చేతగాని మండల జిల్లా అధికారులు**

**ఐటీడీఏ అధికారులైన చర్యలు తీసుకుంటారా ?**

**అక్రమ సెల్లర్ నిర్మాణంతో ప్రజలకు తప్పని ఇబ్బందులు**

**ప్రజా ప్రతినిధుల కనుసన్నలోనే అక్రమ నిర్మాణాలు**

**జిల్లా కలెక్టర్ ఐటీడీఏ పీవో జిల్లా డిపిఓ ఒక్కసారైనా చూడరా ?**

**చుంచుపల్లి జూలై 30(అన్వేషనేత్రం):**

భద్రాద్రి, కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం విద్యానగర్ గ్రామ పంచాయతీ పరిధిలో బఫర్ జోన్ లో అక్రమ సెల్లర్ జి ప్లస్ త్రీ నిర్మాణాలు ప్రజా ప్రతినిధులు అధికారుల కనుసన్నల్లో జోరుగా నిర్మాణాలు కొనసాగుతున్నాయి.. సర్వేనెంబర్ 51/4 లో ఇంటి నెంబర్ 3-1-236/4 డి టి సి పి ఓ నుండి ఎటువంటి అనుమతులు లేకుండా గిరిజన చట్టాలను తుంగలో తొక్కుతూ గిరిజనేతరులు బహుళ అంతస్తుల నిర్మాణాలకి ప్రజాప్రతినిధుల అండదండలతో అక్రమ సెల్లర్ నిర్మాణం పనులు ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తు నిర్మాణాలు కొనసాగుతున్నారు. గత రెండు నెలలుగా పలు దినపత్రికలలో ప్రచురిస్తున్నప్పటికీ ప్రజా ప్రతినిధులు రాజకీయ నాయకుల అధికారుల అండదండలతో అక్రమ సెల్లార్ నిర్మాణం జోరుగా కొనసాగుతుంది అక్రమ సెల్లర్ నిర్మాణం తో విద్యానగర్ రోడ్లు బురదతో ప్రజలకు వాహనదారులకు అనేక ఇబ్బందులు కలిగిస్తున్నాయి. ఇంత తతంగం రెండు నెలలుగా జరుగుతున్న అధికారులు మాత్రం నోటీసులు ఇచ్చాము చర్యలు తీసుకుంటాము తప్ప చేసేదేమీ లేని పరిస్థితి కనిపిస్తుంది. పంచాయతీరాజ్ చట్ట ప్రకారం నోటీసులు అందజేసిన సందర్భంలో ఏడు రోజులలో వివరణ ఇవ్వకపోతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని నోటీసులో ఉంటుంది కానీ ఏ అధికారిని అడిగినా నోటీసులు ఇచ్చామని మాట తప్ప దానిపై చర్యలు తీసుకుంటామన్న నమ్మకం అధికారులకు సైతం లేకపోయింది .పంచాయతీ సెక్రెటరీ చుంచుపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినప్పటికీ ఎవరు పట్టించుకున్న దాఖలాల్ లేదు రోడ్డు మొత్తం ఆక్రమించి పెద్దపెద్ద వాహనాలతో ప్రజలకు అసౌకర్యాన్ని కలిగిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వంలో అక్రమాలకే చోటు ఉందా అని సందేహం వెలివేర్చుతున్న కొత్తగూడెం విద్యానగర్ ప్రజలు. సెల్లార్ నిర్మాణం పక్కనే నిత్యం ప్రజలతో రద్దీగా ఉండే బ్యాంకు సైతం ఉంది బ్యాంకుకు వచ్చే వాళ్ళు పోయే వాళ్లతో ఆ ఏరియా కిటకిటలాడుతుంది అయినప్పటికీ అవేవీ లెక్కచేయకుండా అక్రమ నిర్మాణదారులు ప్రజాప్రతినిధులు అధికారుల అండదండలతో రోడ్లపై వాహనాలు నిలిపి అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు గత రెండు నెలలుగా పునాది మొదలుకొని ఇప్పటివరకు ఎన్నో దినపత్రికలలో ప్రచురిస్తున్నప్పటికీ అవి ఏమి లెక్కచేయకుండా నేనే రాజు నేనే మంత్రి అన్నట్టుగా అక్కడి



ప్రజాప్రతినిధులు రాజకీయ నాయకులు వ్యవహరిస్తున్నారని అక్రమ నిర్మాణదారులకు అండగా నిలుస్తూ చేతగాని అధికారులు ప్రోత్సహిస్తున్నారని పలువురు వాపోతున్నారు. జిల్లా కలెక్టర్ ఐటీడీఏ పీవో జిల్లా డిపిఓ ఒకసారి దృష్టి సారిస్తే తప్ప ఈ అక్రమ నిర్మాణాలు నిలుపుదల చేయవచ్చని గిరిజన చట్టాలు అమలు చేయాల్సిన అవసరం ఉన్నదని పలువురు కోరుతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి అక్రమ సెల్లర్ నిర్మాణాలని కూల్చివేయాలని పలువురు కోరుతున్నారు.



# మానవ అక్రమ రవాణాపై అవగాహన సదస్సు ..ముఖ్య అతిథిగా ఎండిఓ శ్రీకాంత్

**ఎయిడ్ ఎన్జీవో ఆధ్వర్యంలో**

మణుగూరు జూలై 30 (అన్వేషనేత్రం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మండలంలోని ప్రపంచ మానవ అక్రమ రవాణా నిరోధక దినోత్సవం సందర్భంగా స్థానిక జడ్పీ హైస్కూల్‌లో ఎయిడ్ ఎన్జీవో ఆధ్వర్యంలో మానవ అక్రమ రవాణాపై అవగాహన సదస్సు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎండిఓ శ్రీకాంత్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎండిఓ శ్రీకాంత్ మాట్లాడుతూ, మానవ అక్రమ రవాణా అనేది సమాజానికి పెను ముప్పుగా మారిందని, ముఖ్యంగా చిన్నారులు, యువత మోసపూరిత వలల్లో చిక్కుకోకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఉద్యోగాలు, విద్య, ఉపాధి పేరుతో వచ్చే తప్పుడు ఆఫర్లను నమ్మకుండా, అనుమానాస్పద పరిస్థితులు ఎదురైతే వెంటనే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా పోలీసులను సంప్రదించాలని సూచించారు.జడ్పీ హైస్కూల్ ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు నాగభూషణం మాట్లాడుతూ, విద్యార్థుల్లో చట్టాలపై అవగాహన పెంపొందించడం దా మానవ అక్రమ రవాణా వంటి నేరాలను అరికట్టవచ్చని అన్నారు. ఎయిడ్ ఎన్జీవో ప్రతినిధి నాగుల జ్యోతి మానవ అక్రమ రవాణా జరిగే విధానాలు, వాటి నుంచి రక్షించుకునే మార్గాలు, అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలను విద్యార్థులకు వివరించారు. అనంతరం మానవ అక్రమ రవాణా నిర్మూలనకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పరమయ్య, ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.







నల్లగొండ జిల్లా:
ఈరోజు నల్గొండ జిల్లా జాయింట్ కలెక్టర్ జాయింట్ కలెక్టర్ డి. శ్రీనివాస్ సార్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించిన
ఎస్సీ డిపార్ట్మెంట్ డిసిసి చైర్మన్ బోడ స్వామి

## ఉప్పల్ నియోజకవర్గంలో అభివృద్ధి ఉత్సవం -- ప్రజాపాలనకు నిదర్శనం

ఈరోజు ఉప్పల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ అసెంబ్లీ ఇన్‌చార్జ్ శ్రీ మందుముల పరమేశ్వర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో, మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా ఇన్‌చార్జ్, గౌరవ ఐటీ ఒ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారి చేతుల మీదుగా రూ. 76.45 కోట్ల విలువైన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు ఘనంగా నిర్వహించబడ్డాయి.
ఈ కార్యక్రమంలో మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షులు శ్రీ తోటకూర వజ్రేష్ యాదవ్ గారు, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, ఉప్పల్ జోనల్ కమిషనర్ శ్రీమతి రాధికా గుప్తా, ఐఏఎస్ గారు,







మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ గారు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.
చిలకానగర్, హబ్సిగూడ, రామంతాపూర్, వెంకటరెడ్డి నగర్, ఉప్పల్, చర్లపల్లి తదితర డివిజన్లలో సీసీ రోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, తాగునీటి పైప్‌లైన్లు, ప్రజా ఉపయోగ భవనాలు, ఇతర మౌలిక వసతుల అభివృద్ధికి ఈ నిధులు కేటాయించడం ఉప్పల్ అభివృద్ధి చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచింది.
గత పది సంవత్సరాలుగా నిర్లక్ష్యానికి గురైన ఉప్పల్ నియోజకవర్గం, గౌరవ ముఖ్యమంత్రి శ్రీ అనుముల రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలోని ప్రజాపాలనలో వేగంగా అభివృద్ధి పథంలో దూసుకుపోతోంది. ఈ అభివృద్ధి వెనుక ఉప్పల్ అసెంబ్లీ ఇన్‌చార్జ్ శ్రీ మందుముల పరమేశ్వర్ రెడ్డి గారి నిరంతర కృషి, ప్రజల పట్ల నిబద్ధత కీలక పాత్ర పోషించాయి.
ఈ సందర్భంగా గౌరవ ముఖ్యమంత్రి శ్రీ అనుముల రేవంత్ రెడ్డి గారికి, గౌరవ మంత్రి శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారికి, డీసీసీ అధ్యక్షులు శ్రీ తోటకూర వజ్రేష్ యాదవ్ గారికి, అలాగే ఉప్పల్ అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్న శ్రీ మందుముల పరమేశ్వర్ రెడ్డి గారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

హెచ్.ఆర్. మోహన్
రాష్ట్ర అధికార ప్రతినిధి
మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ



జూబ్లీహిల్స్ డివిజన్ ఖైరతాబాద్ డివిజన్ సోమాజిగూడ డివిజన్లకు సంబంధించిన ఈరోజు ఉదయం 10 ఖఎ సోమాజిగూడ సాయిబాబా టెంపుల్ పక్కన ఏర్పాటుచేసిన బిఎల్ఎ మీటింగ్ కు ముఖ్య అతిథిగా ఖైరతాబాద్ శాసనసభ సభ్యులు మాజీ మంత్రివర్యులు దానం నాగేందర్ గారు సమావేశంలో పాల్గొని బిఎల్ఏలతో వారు మాట్లాడుతూ ఇంకా రెండు మూడు రోజులు సమయం ఉన్నది కనుక ప్రతి ఒక్కరు ఈ రెండు మూడు రోజులు డోర్ టు డోర్ తిరిగి మిగిలిన ఓట్లను త్వరగా పూర్తి చేయాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు అధ్యక్షులు కాటూరి రమేష్ గారు. బి ఎల్ ఏ లు దయ్యాల దాసు. కనతల బాలస్వామి. గద్దల ప్రభాకర్. ఎండి గని. కావలి కృష్ణ. గోపాల నాయక్. ఒర్సు శీను. తదితరులు పాల్గొన్నారు



# మానవ అక్రమ రవాణాపై అప్రమత్తంగా ఉండాలి

**నల్గొండ, జూలై 30 ( అన్వేషనేత్రం ప్రతినిధి )**

: ప్రపంచ మానవ అక్రమ రవాణా నిరోధక దినోత్సవాన్ని పురస్కరించుకుని నల్గొండ జిల్లా అప్పాజీపేటలోని ఎంజేపీటీబీసీడబ్ల్యూఆర్ఐఎస్ కళాశాలలో మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా సంక్షేమ అధికారిణి శ్రీమతి కె.వి. కృష్ణవేణి మాట్లాడుతూ విద్యార్థినులు





మానవ అక్రమ రవాణాపై ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రతి విద్యార్థిని స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించుకుని, దానిని సాధించేందుకు నిరంతరం శ్రమించాలని చెప్పారు. మొబైల్ ఫోన్ వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలతో పాటు సెలవుల సమయంలో ఇంటి పరిసరాల్లో, వాహన చోదకులు, అపరిచితులు తదితరులతో వ్యవహరించే సందర్భంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఉప పోలీసు అధికారి అంజలి మాట్లాడుతూ బలవంతపు భిక్షాటన, వ్యభిచారానికి గురిచేయడం, ప్రేమ పేరుతో యువతులను మోసగించి అక్రమంగా తరలించడం, బాల కార్మికత్వం వంటి చర్యలు మానవ అక్రమ రవాణాలో భాగమని వివరించారు. ప్రతి ఏడాది నిర్వహించే 'ఆపరేషన్ ముస్కాన్', 'ఆపరేషన్ స్మైల్' ద్వారా బాల కార్మికులు, నిరాశ్రయ చిన్నారులను గుర్తించి రక్షిస్తున్నట్లు తెలిపారు. ఎస్ఎఫ్ఎల్ ప్రతినిధి శ్రీదేవి మాట్లాడుతూ బాలికలు విద్య ద్వారానే ఉన్నత లక్ష్యాలను చేరుకోగలరని, చదువు జీవితాన్ని మలిచే శక్తిగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అత్యవసర సహాయ సేవలైన 1098, 100, 181, 112, 1930 హెల్ప్‌లైన్ నంబర్ల వినియోగంపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, డీవీ చట్ట సలహాదారు సునీత, మానసిక--సామాజిక సలహాదారు నాగమణి, నళిని, మానస (భరోసా), షీ టీమ్ ప్రధాన కానిస్టేబుల్ నరసింహ, గ్రామ్య స్వచ్ఛంద సంస్థకు చెందిన భవాని, అశ్రీత స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు శోభా, ధనమ్మ, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి గ్రామంలో ఇందిర మైండ్లు నిర్మించి గుడిసెలు లేని రాష్ట్రమే లక్ష్యం

**సర్ పేరుతో బిజెపి కుట్రలను తి ప్పి కొట్టేలా కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలి.**

**ఎమ్మెల్సీ బల్మూరు వెంకట్, ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, పటేల్ రమేష్ రెడ్డి**

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జులై :30 ( అన్వేషనేత్రం):**

అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లను పంపిణీ చేస్తూ గుడిసెలు లేని తెలంగాణ రాష్ట్రమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ఏఐసీసీ సభ్యుడు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో సర్ ప్రక్రియ పై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో వికలాంగ కార్పొరేషన్ చైర్మన్ వీరయ్యతో కలిసి వారు పాల్గొని మాట్లాడారు. దేశంలోని అన్ని రాష్ట్రాల మాదిరిగానే తెలంగాణలో సర్ పేరుతో బిజెపి కుట్రలు చేసే అవకాశం ఉందని ప్రతి కార్యకర్త నాయకుడు సర్ ప్రక్రియను విజయవంతం చేయడంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. పార్టీలకతీతంగా ఏ పార్టీ వ్యక్తి అయిన తన ఓటును పోగొట్టుకోవద్దని ఉద్దేశంతో కాంగ్రెస్ నాయకులు అవగాహన కల్పిస్తూ ప్రతి ఒక్కరికి సర్ ప్రక్రియను పూర్తి చేపిస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ సానుభూతిపరుల ఓట్లను తీసివేసేలా బిజెపి కుట్రలు చేస్తుందని కార్యకర్తలు నాయకులు నిత్యం ప్రజల్లో ఉండాలన్నారు. సూర్యాపేటకాంగ్రెస్ కంచుకోటని ఎన్నికలు ఏవచ్చిన కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమన్నారు. సర్ ప్రక్రియలో ఏ ఒక్క ఓటు కూడా గల్లంత కాకుండా చూడాలన్నారు. బిఎల్ఓ లు సూపర్వైజర్లు విజయవంతమైన పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతుందని గుర్తు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ మురిసెట్టి నివేదిత లక్ష్మాధి, డిసిసి అధ్యక్షుడు గుడిపాటి నరసయ్య, రాష్ట్ర అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వరరావు, పట్టణ అధ్యక్షుడు వెలుగు వెంకన్న, శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ కుమ్మరి కుంట్ల వేణుగోపాల్, కౌన్సిలర్లు, మండల అధ్యక్షులు, తూ ముల సురేష్ రావు, కోతి గోపాల్ రెడ్డి, ముసుకు రామచంద్రారెడ్డి, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.





## జనయేత్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సోనూసూద్ జన్మదిన వేడుకలు

**అన్వేషనేత్రం,మిర్యాలగూడ :**

కరోనా కష్ట సమయంలో నిరుపేద వలస కార్మికులు వాళ్ళ స్వస్థలం కి చేరవేసిన వారధీ సేవ కార్యక్రమలతో సమాజంలో రియల్ హీరో గా యువతకి స్ఫూర్తినిచ్చిన నటులు సోనుసూద్ కు జనయేత్రీ ఫౌండేషన్ కుటుంబ సభ్యుల తరుపున హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ... గురువారం 5 గంటలకు ఆవంతీపురంలోని శ్రీ సాయిగురుదత్తా వృద్ధాశ్రమంలో జనయేత్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మాతృమూర్తులకూ పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.డా..మునిర్ అహ్మద్ షరీఫ్ మాట్లాడుతూ నిస్వార్థ సేవలు చేస్తూ ఎంతోమంది నిరుపేదల ఆశాజ్యోతి గా సోనుసూద్ ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని మనస్ఫూర్తిగా



కోరుకుంటూ వారి పుట్టినరోజు సందర్భంగా సేవ కార్యక్రమం తో ఆయనకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలపటం జరిగింది.కార్యక్రమం లో జనయేత్రీ ఫౌండేషన్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.








RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్: గోల్ల రమేష్
తెలుగు దినపత్రిక

# ఆట





## కెప్టెన్సీ నాకు కొత్త కాదు: ఇషాన్ కిషన్

కెప్టెన్సీ తనకు కొత్త కాదని సన్‌రైజర్స్ హైదరాబాద్ కెప్టెన్ ఇషాన్ కిషన్ అన్నాడు. అండర్ 19 స్థాయి నుంచి తాను కెప్టెన్సీ చేస్తున్నానని గుర్తు చేశాడు. ఐపీఎల్ 2026 సీజన్‌లో భాగంగా రాజస్థాన్ రాయల్స్‌తో ఉప్పల్ వేదికగా జరుగుతున్న మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగింది. టాస్ సందర్భంగా మాట్లాడిన ఇషాన్ కిషన్ తుది జట్టులో రెండు మార్పులు చేసినట్లు వెల్లడించాడు. 'మా తుది జట్టులో రెండు మార్పులు చేశాం. ప్రఫుల్ హింగే జట్టులోకి వచ్చాడు. నేను చాలా కాలంగా కెప్టెన్సీ బాధ్యతలు నిర్వహిస్తున్నాను. గతంలో భారత అండర్-19 జట్టుతో పాటు నా రాష్ట్ర జట్టుకు కూడా కెప్టెన్‌గా వ్యవహరించాను. సారథ్యం ఆట పట్ల మరింత ఏకాగ్రతతో ఉంచడంతో పాటు పరిస్థితులపై మంచి అవగాహన ఉండేలా చేస్తుంది. కెప్టెన్సీ అనేది వ్యక్తిగత ప్రదర్శన కంటే జట్టు ప్రదర్శనకే ప్రాధాన్యతనిస్తుంది. జట్టు కోసం మరిన్ని విజయాలు సాధించడానికి మేం సిద్ధంగా ఉన్నాం. కెప్టెన్‌గా ఉంటూ జట్టు కోసం బాగా రాణిస్తే అది ఆటగాడి పరిణతిని చూపిస్తుంది. గత కొన్నేళ్లుగా సారథిగా నా ప్రదర్శన నేను మళ్ళీ భారత జట్టులోకి పునరాగమనం చేసేందుకు సహాయపడింది.'అని ఇషాన్ కిషన్ పేర్కొన్నాడు.మరోవైపు టాస్ గెలిచిన రాజస్థాన్ రాయల్స్ బౌలింగ్ ఎంచుకుంది. పిచ్ కండిషన్స్ నేపథ్యంలోనే ఈ నిర్ణయం తీసుకున్నానని రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ రియాన్ పరాగ్ తెలిపాడు. 'మేం ముందుగా బౌలింగ్ చేస్తాం. ఇది మాకు కొత్త వికెట్. ఇది కొత్త వికెట్. ఇప్పటి వరకు వాడని పిచ్. కాబట్టి ఆరంభంలో కాస్త నెమ్మదిగా ఉండే అవకాశం ఉంది. ఈ మైదానంలో మేం చాలా సార్లు లక్ష్యాలను ఛేదించాం. 2024లో తృటిలో ప్లే ఆఫ్స్ అవకాశం కోల్పోయాం. ఈసారి అలా జరగకూడదని కోరుకుంటున్నాం. తుది జట్టులో రెండు మార్పుల ఉన్నాయి. బ్రిజేష్ స్థానంలో తుషార్ దేశ్‌పాండే వచ్చాడు. హెట్మెయర్‌కు విశ్రాంతి ఇచ్చి, ప్రిటోరియస్‌కు అవకాశం ఇస్తున్నాం. ఇక్కడి వరకు రావడం ఒక ప్రయాణంలా అనిపిస్తోంది. నేను చాలా కాలం సంజూ శాంసన్ భయ్యా ఆధ్వర్యంలో ఆడాను. ఆ తర్వాత సంగక్కర వ్యూహాత్మక విషయాల్లో నన్ను భాగస్వామిని చేస్తూ నా ఆటను మెరుగుపరిచారు. ఇప్పుడు ఆ బాధ్యతను నేను తీసుకున్నాను.

## రాజా ముత్తుపాండికి రజతం

కామన్వెల్త్ గేమ్స్-2026లో భారత వెయిట్‌లిఫ్టర్లు తమ సత్తా చాటుతున్నారు. ఆదివారం జరిగిన పురుషుల 65 కేజీల విభాగంలో భారత వెయిట్‌లిఫ్టర్ రాజా ముత్తుపాండి రజత పతకం సాధించాడు. స్నాచ్, క్లీన్ అండ్ జర్క్ విభాగాల్లో కలిపి 286 కేజీలు ఎత్తి రెండో స్థానంలో నిలిచాడు. దీంతో గ్లాస్గోలో భారత్‌కు ఆ రోజే వెయిట్‌లిఫ్టింగ్‌లో మూడో పతకం లభించింది. తమిళనాడుకు చెందిన 26 ఏళ్ల రాజా ముత్తుపాండి స్నాచ్‌లో 126 కేజీలు, క్లీన్ అండ్ జర్క్‌లో 160 కేజీలు విజయవంతంగా ఎత్తాడు. రెండు విభాగాల్లో కలిపి 286 కేజీల మొత్తం బరువుతో రజత పతకాన్ని ఖాయం చేసుకున్నాడు. విభాగంలో మలేషియాకు చెందిన అజ్నిల్ బిన్ బిడిన్ మహ్మద్ మొత్తం 299 కేజీలు ఎత్తి కామన్వెల్త్ గేమ్స్ రికార్డుతో స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకున్నాడు. వరుసగా మూడోసారి కామన్వెల్త్ గేమ్స్ స్వర్ణాన్ని గెలుచుకున్న ఘనత కూడా అతని ఖాతాలో చేరింది. రాజా ముత్తుపాండి విజయానికి వెనక సుదీర్ఘ పోరాటం ఉంది. 2019లో మోచేతి లిగమెంట్‌కు తీవ్రమైన గాయం కావడంతో అతని కెరీర్ సంక్షోభంలో పడింది. అనంతరం కరోనా మహమ్మారి కారణంగా పునరావాస ప్రక్రియ కూడా దెబ్బతింది. అంతేకాకుండా కొత్త బరువు విభాగాలకు మార్పు, భారత స్టార్ వెయిట్‌లిఫ్టర్ జెరెమీ లాల్?రిన్నుంగా ఎదుగుదలతో 2022 బర్మింగ్‌హామ్ కామన్వెల్త్ గేమ్స్‌కు ఎంపిక కాలేకపోయాడు. అయితే 65 కేజీల విభాగం ప్రవేశపెట్టిన తర్వాత మళ్లీ జాతీయ జట్టులో చోటు సంపాదించాడు. 2025 ప్రపంచ వెయిట్‌లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో వ్యక్తిగత అత్యుత్తమ ప్రదర్శనగా 299 కేజీలు ఎత్తి తొమ్మిదో స్థానంలో నిలవడం అతనికి ఆత్మవిశ్వాసాన్ని పెంచింది. ఇప్పుడు అదే జోరును కొనసాగిస్తూ కామన్వెల్త్ గేమ్స్‌లో రజత పతకాన్ని గెలుచుకున్నాడు. ఈ విజయాన్ని తల్లిదండ్రులు, కోచ్ విజయ్ శర్మకు అంకితం చేస్తానని రాజా ముత్తుపాండి తెలిపాడు. అయితే స్వర్ణ పతకాన్ని అందుకోలేకపోవడం తనకు నిరాశ కలిగించిందని తెలిపాడు. కోచ్? తనపై పూర్తి విశ్వాసం ఉంచారని, కానీ ఆశించిన స్థాయిలో ప్రదర్శన ఇవ్వలేకపోయానని అన్నాడు. అయితే ఈ పోటీ నుంచి నేర్చుకున్న పాఠాలతో మరింత కష్టపడి శిక్షణ తీసుకుని భవిష్యత్తులో స్వర్ణం సాధించేందుకు కృషి చేస్తానని స్పష్టం చేశాడు. ఆదివారం భారత పతకాల ఖాతాలో చేరిన మూడు పతకాలు కూడా వెయిట్‌లిఫ్టింగ్ నుంచే రావడం విశేషం. అంతకుముందు మహిళల 48 కేజీల విభాగంలో ఒలింపిక్ రజత పతక విజేత మీరాబాయి చాను వరుసగా మూడోసారి కామన్వెల్త్ గేమ్స్ స్వర్ణ పతకాన్ని గెలుచుకుంది. అలాగే పురుషుల 60 కేజీల విభాగంలో చనాంబం రిషికాంతా సింగ్ రజత పతకం సాధించి భారత్‌కు మరో విజయాన్ని అందించాడు. దీంతో వెయిట్‌లిఫ్టింగ్ మరోసారి భారత పతకాల వేటలో కీలక పాత్ర పోషించింది.

## విన్నర్లుగా ఇద్దరు భారత షూటర్లు

హాంగ్‌జౌలో జరుగుతున్న (ఇంటర్నేషనల్ షూటింగ్ స్పోర్ట్స్ ఫెడరేషన్?) ప్రపంచ కప్ 2026లో అద్భుత దృశ్యం ఆవిష్కృతమైంది. 25 మీటర్ల పిస్టర్ ఈవెంట్? పోడియంపై ఇద్దరు భారత షూటర్లు విన్నర్లుగా నిలిచారు. సోమవారం జరిగిన మహిళల 25 మీటర్ల పిస్టల్ ఈవెంట్‌లో భారత షూటర్లు అద్భుత ప్రదర్శనను కొనసాగించారు. ఇందులో ఈషా సింగ్ అగ్రస్థానంలో నిలిచి స్వర్ణ పతకం ముద్దాడింది. ఒలింపిక్ పతక విజేత సీనియర్ షూటర్ మను భాకర్ మూడో స్థానంలో నిలిచి కాంస్య పతకం దక్కించుకుంది. ప్రపంచ రికార్డు హోల్డర్ ఈషా సింగ్ ఫైనల్‌లో ఆరంభం నుంచే ఆధిపత్యం ప్రదర్శించింది. ఆమె పోటీ అంతటా అద్భుతమైన ప్రదర్శన కనబరిచి, 50 షాట్‌లకు 40 పాయింట్లు సాధించింది. దీంతో ఆమె స్వర్ణ పతకం దక్కించుకుంది. 37 పాయింట్లతో రెండో స్థానంలో నిలిచిన ఆతిథ్య చైనా షూటర్ యూ జాంగ్‌ను రజత పతకం గెలుచుకుంది. ఇక రెండుసార్లు ఒలింపిక్ పతక విజేత అయిన మను భాకర్ కూడా ఈ పోటీలో ఫేవరెట్?గా దిగింది. అయితే ఆమె స్వర్ణం కోసం పోరాడగా, కాంస్యంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. కాంస్య పతకం కోసం జరిగిన మ్యాచ్‌లో ఆమె ఉత్తర కొరియాకు చెందిన హ్యోన్ జియోంగ్ పాక్‌ను ఎదుర్కొంది. డబుల్ షూట్ ఆఫ్‌లో హోరాహోరీగా జరిగిన మ్యాచ్‌లో మను భాకర్ నెగ్గింది. దీంతో ఈ వరల్డ్?కప్?లో భారత్ పతకాల సంఖ్య మూడుకు చేరింది. ఈ విజయంపై కేంద్ర క్రీడల మంత్రి మన్?సుఖ్ మాండవియా హర్షం వ్యక్తం చేశారు. 'పోడియంపై భారత షూటర్లు. ఈ పోటీల్లో స్వర్ణం సాధించిన ఈషాకు, కాంస్యం దక్కించుకున్న మను భాకర్?కు నా హృదయపూర్వక శుభాకాంక్షలు. మీ పట్ల భారతదేశం గర్వపడుతోంది' అని ఎక్స్?లో పోస్టు చేశారు.కాగా, ఈ సీజన్‌లో హాంగ్‌జౌలో ఈషా సింగ్‌కు ఇది రెండో ప్రపంచ కప్ స్వర్ణ పతకం కావడం విశేషం. ఆమె ఈ పోటీకి ముందు మే నెలలో జరిగిన మ్యూనిచ్ ప్రపంచ కప్‌లో 25 మీటర్ల పిస్టల్ ఈవెంట్‌లో గోల్డ్ మెడల్ గెలుచుకుంది. అదే పోటీల్లో 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ ఈవెంట్‌లోనూ సత్తా చాటి రజత పతకాన్ని కూడా ముద్దాడింది. మరోవైపు, మను భాకర్‌కు ఈ సీజన్‌లో ఇదే వ్యక్తిగతంగా మొదటి పతకం. 2026లో ఆమె మ్యూనిచ్ ప్రపంచ కప్‌లో మహిళల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ టీమ్ ఈవెంట్‌లో పతకం సాధించింది.హాంగ్‌జౌ ప్రపంచ కప్‌లో ఇప్పటివరకు ఆతిథ్య చైనా ఆరు స్వర్ణాలతో సహా 14 పతకాలను గెలుచుకొని పతకాల పట్టికలో అగ్రస్థానంలో ఉంది. భారత్ మూడు పతకాలతో రెండో స్థానంలో కొనసాగుతోంది. తాజాగా ఇషా సింగ్ స్వర్ణం,

RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్: గోల్ల రమేష్
తెలుగు దినపత్రిక

# సినిమా
CINEMA



## పొలిమేర-3 లో అర్జున్

టాలీవుడ్‌లో హారర్, మిస్టరీ థ్రిల్లర్ జానర్‌లో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న 'పొలిమేర' ఫ్రాంచైజీ ఇప్పుడు మూడో భాగంతో ప్రేక్షకుల ముందుకు రానుంది. మొదటి భాగం ఓటీటీలో సంచలన విజయాన్ని నమోదు చేయగా, రెండో భాగం థియేటర్లలో భారీ వసూళ్లు సాధించి ఈ ఫ్రాంచైజీని మరో స్థాయికి తీసుకెళ్లింది. ఇప్పుడు 'పొలిమేర 3' పై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్న వేళ, చిత్రబృందం ప్రకటించిన తాజా అప్‌డేట్ సినిమాపై మరింత ఆసక్తిని పెంచుతోంది. మూడో భాగంలో సీనియర్ నటుడు, 'యాక్షన్ కింగ్' అర్జున్ సర్జా కీలక పాత్రలో నటిస్తున్నట్లు చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. ఈ సందర్భంగా విడుదల చేసిన ప్రత్యేక ప్రమోషనల్ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అర్జున్ ఎంట్రీతో 'పొలిమేర 3' కథ మరింత విస్తృతంగా, భారీ స్థాయిలో ఉండబోతుందనే సంకేతాలు కనిపిస్తున్నాయని సినీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. హారర్, మిస్టరీతో పాటు యాక్షన్ అంశాలు కూడా ఈసారి మరింత బలంగా ఉండనున్నాయనే చర్చ సాగుతోంది. దర్శకుడు అనిల్ విశ్వనాథ్ తెరకెక్కించిన 'మా ఊరి పొలిమేర' ఎలాంటి అంచనాలు లేకుండా నేరుగా ఓటీటీలో విడుదలై ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. గ్రామీణ నేపథ్యంలో మంత్రతంత్రాలు, చేతబడులు, మూఢనమ్మకాల చుట్టూ తిరిగే కథ ప్రేక్షకులకు కొత్త అనుభూతిని ఇచ్చింది. ఈ సినిమాతో హాస్యనటుడు సత్యం రాజేష్ పూర్తి స్థాయి హీరోగా, నటుడిగా ప్రశంసలు అందుకున్నారు. ఆయన నటన, కథలోని ట్విస్టులు, థ్రిల్లింగ్ అంశాలు సినిమాను ప్రత్యేకంగా నిలబెట్టాయి.

## సెప్టెంబర్‌లో మహేంవద్రగిరి వారహి

సుమంత్ హీరోగా సంతోష్ జాగర్లమూడి ప్రధానపాత్రలో తెరకెక్కుతోన్న చిత్రం 'మహేంద్రగిరి వారాహి' సోషియో ఫాంటసీ చిత్రాన్ని సెప్టెంబర్ 11న విడుదల చేయనున్నట్లు టీమ్ వెల్లడించింది. ఈ సినిమా కోసం రెండున్నరేళ్లు చర్చలు జరిగినట్లు సుమంత్ తెలిపారు. మధ్యలో ఈ సినిమా సందిగ్ధంలో పడిందని గుర్తుచేసుకున్నారు. ఇందులో ట్విస్ట్‌లు చాలా ఉన్నాయని తెలిపారు. ఓ స్టార్ హీరో దాదాపు 20 నిమిషాలు కనిపిస్తారని నిర్మాత మధు వెల్లడించారు. కథ నచ్చడంతో వెంటనే ఓకే చేశారు. వారాహి అమ్మవారిగా నటించారా లేదా.. మరేదైనా పాత్రలో కనిపిస్తారా అనేది స్క్రీన్‌పై చూసి తెలుసుకోవాలి. సంతోష్‌కు ఆధ్యాత్మికత, చరిత్ర గురించి చాలా విషయాలు తెలుసు. మొదట అనుకున్న కథలో కొన్ని మార్పులు చేసి దీన్ని రూపొందించాం. ఇందులో నటించడం చాలా ఆసక్తిగా అనిపిస్తోంది.



## పంద్రాగస్ట్ పోటీలో సూర్య, నయనతార

తమిళ సినీ పరిశ్రమలో బాక్సాఫీస్ వద్ద ఆసక్తికర పోరు జరగనుంది. గతంలో 'గజిని', 'ఆధవన్', 'మాస్సు ఎంగిర మసిలామణి' వంటి చిత్రాల్లో కలిసి నటించిన స్టార్ హీరో సూర్య, లేడీ సూపర్ స్టార్ నయనతార ఇప్పుడు ఒకరికి ఒకరు బాక్సాఫీస్ ప్రత్యర్థులుగా మారబోతున్నారు.సూర్య హీరోగా తెరకెక్కుతున్న 'విశ్వనాథ్ / సన్స్' మరియు నయనతార ప్రధాన పాత్రలో రూపొందుతున్న 'హాయ్ ' చిత్రాలు రెండూ ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానున్నాయి.




Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434